Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రి అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, -8-42 * No. 121

సింలియాన్ స్కాయావద్ద తీవ్రపోరాటం

రణరంగముననే చచ్చుటకు రష్యనుల ప్రతిజ్ఞ

డాన్‌నదిని దాటుటకు జర్మనులు చీమలవలె నేలపై ప్రాకుచున్నారు

జర్మనులవై జర్మనులే తుపాకులు కాల్చుచుండిరి

దినమునకు 15 వేలమంది జర్మనులు రష్యాయుద్ధంలో నష్టమగుచుండిరి

డాన్‌నదీతీరమున దారుణయుద్ధం

మాస్కో, ఆగస్టు 3:—

రష్యాలోని ప్రవాడాఅను పత్రిక సంపాదకీయ వ్యాసములో ఇట్లు వ్రాసెను. ఈ వ్యాసము నేడు మాస్కో రేడియోలో రష్యను ప్రజలకందరకు వినిపింపబడెను.

రష్యాదక్షిణ ప్రాంతములో యుద్ధ తీవ్రముగా అతిక్లిష్టముగా నున్నది. మన రష్యాదేశమునకు ప్రమాదావస్థ దారుణముగా నున్నది. జర్మనీసేనలు అపారనష్టమును పొల్పడుచున్నను కాకసస్‌లోనికి చొచ్చుకొని వచ్చుచున్నవి. శత్రువును భేదించుటకును, ఈ దక్షిణప్రాంతములోని అమూల్య వస్తు సంపదను కాపాడుటకును, శత్రువును భస్మం చెయ్యవలెను. శత్రురక్తమును ప్రవహింపజేయవలెను ప్రతికొండను, గుట్ట, ప్రతిపొలమును ప్రతినదీ ప్రవాహమును శత్రువునకు దాటరాని దుర్గమ ప్రదేశముగా చేసి మనము అడ్డగించవలెను. రష్యను సైనికుడు నిలుపబడిన ప్రతిఅంగుళమాత్ర ప్రదేశమును అతిపవిత్రమైనది. అతడుకత్తిబట్టి నిలవబడినంత కాలము, అతనిహస్తము అతనికి స్వాధీనమై యున్నంతవరకు, అతని రక్తనాళములలో వేడిసెత్తురు ప్రవహించుచున్నంతవరకూ, అతడు శత్రువుతో పోరాడి రణరంగంలో మరణించవలెను గాని, వెన్నిచ్చి వెనుకకు రాకూడదు."

స్టాలిన్‌గ్రాడువైపు పోవయత్నించు శత్రుసేనలు

రుమేనియను, ఇటాలియను, హంగేరియను, ఫిన్లండు సేనలు స్టాలిన్‌గ్రాడువైపు పురోగమించుటకు ప్రబలప్రయత్నము చేయుచున్నవి. రష్యనుసేనలు 6 దినములనుండియు యీ శత్రుసైన్యమును ముందుకుపోనీయకుండా అరికట్టి పోరాడుచున్నవి అని రూటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు.

డాన్ నదీతీరరంగములు

డాన్‌నది దిగువభాగములో వంపు తిరుగునట్టిచోట జర్మను సేనలు డాన్‌నదిని దాటుటకు నిశ్శ్వప్రయత్నములు చేయుచున్నవి. అనటనే జర్మను విమానములు రష్యను సైనిక స్థావరములమీద తీవ్ర విమానదాడులను సాగించుచున్నవి. ముఖ్యంగా యీత్రింది యుద్ధరంగములో అచట పోరాటము జరుగుచున్నది.

సిమిలియాంస్కాయా రంగము

డాన్ దిగువప్రాంతంలో సిమిలియాంస్కాయావద్ద అహోరాత్రములు ఉభయ సేనలు డజనుల కొలది సంకుల సమరములు చేయుచున్నవి. జర్మనులు చిన్నచిన్న జట్లుగా డాన్‌నదిని దాటుటకు ప్రయత్నించుచున్నారు. చిన్నచిన్న పడవలలో యెక్కి నదిని దాటి వచ్చుచున్నారు.

కుర్చెవస్కాయా-సాల్స్క్ రంగము

ఎవానదికి మానిచ్‌నదికి మధ్యనున్న కుర్చెవస్కాయా — సాల్స్క్ రంగములో జర్మను సేనలు ఒత్తిడి ఎక్కువగానున్నది. కాని, అచటి నుండి రష్యను సేనలు వెనుకకు మరలుచున్నట్లుగా తిరిగి వార్తలు రాలేదు

జర్మను జనసమ్మర్దం దినమునకు 15 వేలమంది

గతవారంలో రష్యాలోని వివిధ యుద్ధ రంగములలో 60వేలమంది జర్మనులు మరణించిరి. గాయపడినవారితోసహా 1 లక్ష 80 వేలమంది లెక్క తేలినది.

కుర్చెవస్కాయా-సాల్స్క్ రంగంలోనే గత 5 దినములలో 20 వేలమంది జర్మనులు మరణించిరి. రష్యాయుద్ధంలో మొత్తంమీద రోజు కి 15వేలమంది జర్మనులు నష్టమగుచున్నారు.

రష్యను శౌర్యము

రష్యాలోని ప్రజల కందరకును రష్యను ప్రభుత్వం వేసిన విజ్ఞాపన ననుసరించి రష్యలు ప్రతిచోటను అభేద్యమైన గోడకట్టినట్లుగా శత్రువు నెదిరించి నిలచుచున్నారు. రష్యాలోకెల్ల కాకసస ఉత్తరభాగంలోనే జనసంఖ్య ఎక్కువ. అచటి భూప్రదేశం బల్లపరుపుగా నుండుటవల్ల జర్మను టాంకులు సులభంగా ముందుకుపోగలవు. కాని, అచట ప్రతి గ్రామంలోను, ప్రతినగరంలోను ప్రజలు అభేద్యమైన దుర్గములను నిర్మించవలసినదిగా ఉత్తరువు చేయబడిరి. ప్రజలు ప్రభుత్వాజ్ఞను శిరసావహించి మేరమీరకుండా పని చేయుచున్నారు.

(1) క్రాస్నోడారు, (2) మైకోపు కిరసనాయిలు గనులకు చేరవలెనని జర్మను ప్రయత్నం

(1) క్రాస్నోడారు, (2) మైకోపు అను ప్రదేశాలవద్ద ఉన్న కిరసనాయిలు గనులకు చేరుకొనవలెనని ప్రయత్నించుచున్నారు.

అంతేగాక, సిమిలియాంస్కాయా వద్దనున్న జర్మను సేనలను సాల్స్క్‌వద్ద నున్న జర్మను సేనలను అనుసంధింప జేయవలెనని కూడా జర్మనులు ప్రయత్నించుచున్నారు.

సాల్స్క్‌వద్ద పోరాటము

రెండు మూడు దినముల క్రిందట సేసాల్స్క్‌పట్టణమును వశపరచుకొంటిమని జర్మనులు ప్రకటించుకొనిరి.

ఇదివరకొకమారు వారొనెజ్ పట్టణమును కూడా పట్టుకొంటిమని జర్మనులు ప్రకటించుకొనిరి. కాని అది అసత్యమని స్పష్టమైనది. అదే విధంగా సాల్స్క్‌పట్టణమును జర్మనులు పట్టుకొంటిమని ప్రకటించుకొన్న వార్తకూడా నమ్మదగినదికాదు. సాల్స్క్ రంగములో ఇంకను పోరాటము జరుగుచునే యున్నది.

వారొనెజ్‌వద్ద డాన్‌నదిని జర్మనులు దాటలేదు

వారొనెజ్‌వద్ద జర్మనులు డాన్‌నదిని దాటిరనుట యింకా అనిశ్చయమైన విషయమే.

కర్చినుంచి ఆకాశమార్గంగా జర్మను పటాలములు దిగలేదు

కర్చినుంచి జర్మనుసైనికులు ఆకాశమార్గంగా తీసికొనిరాబడి కాకసస్‌లో దింపబడెదరని ఇదివరలో కొంతకాలము ఊహింపబడెను, కాని అట్టిది జరుగలేదు.

డాన్‌నదిని దాటివచ్చెడి జర్మనుసేనలు

డాన్‌నది రక్తప్రవాహంగా ఉంది

సిమిలియాంస్కాయావద్ద తి ఘోరమైన యుద్ధము జరుగుచున్నది. అచట జర్మలు కొంచెం కొంచెంగా నదినిదాటి తూర్పుతీరమునకు వచ్చుచున్నారు. జర్మనుసైనికులు ఒకానదియొడ్డునకు గాగానే రష్యనులచే సంహరింపబడుచున్నారు. చాలామంది జర్మనులు వెనుకకు తరిమివేయబడినప్పుడు నదిలోనే మునిగి మరణించుచున్నారు. ఒకచోట ఒకజర్మనుపటాలము నదినిదాటిరాగా చెల్లాచెదురుగా కొట్టివేయబడెను. కాని యింకను నదిదాటుటకై జర్మనుల ప్రబలప్రయత్నం సాగుచునేయున్నది. కొన్నిచోట్ల పడవలు తెనలను వేయుచున్నారు. కాని

(2-వ పేజి చూడుడు)



బొంబాయిలో నాయకుల ఇష్టాగోష్ఠి

తమ రాష్ట్రపరిస్థితులను నెహ్రూ, పటేలుగార్లు మహాత్మునకు తెలుపుట

బొంబాయి, ఆగస్టు 3:—

బొంబాయి, ఆగస్టు 3: — నేడు సాయంత్రము 4 గంటలకు మహాత్ముడు మౌనవ్రతము చాలించి, సర్దార్ వల్లభభాయిపటేలు, పండిత జవహర్‌లాల్ నెహ్రూ, కాంగ్రెసు కార్యదర్శి జె. బి. కృపాలినీగారలతో యిష్టాగోష్ఠిగా సంభాషించెను.

మహాత్ముని స్వంతరాష్ట్రమగు గుజరాటులో సర్దార్ పటేలు పర్యటనను గావించి యుండెను. పండిత నెహ్రూ సంగతులలోను, ఆచార్య కృపాలనీ బీహారులోను పర్యటనము గావించియుండిరి. జూలై 14 తేదీన కాంగ్రెస్ వర్కింగుకమిటీ వారు గావించియుడిన తీర్మానముపై వివిధ రాష్ట్రీయుల అభిప్రాయ మెట్లున్నదో మాయకు లాండలకు తెలుపుకొనినట్లు కనబడుచున్నది.

రాష్ట్రాలలో ఉత్సాహము

గాంధిమహాత్ముడు కోరినప్రకారము చేయుటకు గుజరాటు సిద్ధముగా నున్నదని సర్దార్ పటేలు మహాత్మునికి విన్నవించెనని తెలియుచున్నది. ఈ విధముగానే సంగతులు మహాత్మునికి తోడు నీడయై యుండునని పండితనెహ్రూ విన్నవించెనని తెలియుచున్నది

అధ్యక్షుడు లేవు వచ్చును

కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్‌కలాం అజాదుగారును, ఇతర వర్కింగ్ కమిటీసభ్యులును త్వరలో వచ్చుటకు రానున్నారు. అటువంటివర్కింగుకమిటీ వారు సమావేశమై కాంగ్రెసు తీర్మానముపై భారతీయుల అన్యదేశీయులు ప్రకటించిన అభిప్రాయమును పరిశీలించి ఆగస్టు 7 వ తేదీన అ. భా. కాంగ్రెసు కమిటీవారు నిర్వర్తింపవలసిన కార్యక్రమమును నిర్ణయించుదురు. అన్ని సభలకు మహాత్ముడు హాజరగును. అ. భా. కాం. కమిటీలో మహాత్ముడు పాల్గొనుచుండును.

నెహ్రూ, కృపాలినీగారలకు స్వాగతము

బొంబాయి, ఆగస్టు 3:—

పండిత జవహర్‌లాల్ నెహ్రూగారును, కాంగ్రెస్ కార్యదర్శి జె. బి. కృపాలినీగారును, నేడిచ్చటికి దయచేసిరి. వారికి స్వాగత మొసంగుటకు చాలమంది ప్రజలు విక్టోరియా టర్మినస్సుకు వచ్చియుండిరి.

డా॥ పట్టాభిగారు

రాజమండ్రి, ఆగస్టు 3:—

వర్కింగ్ కమిటీ సభ్యుడగు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు వర్కింగ్ కమిటీసభకు హాజరగుటకు గాను గుంటకల్ మీదుగా బొంబాయికి బయలు దేరివెళ్లిరి. డా॥ పట్టాభిగారు ఆగస్టు 11 తేదీన బందరు తిరిగి వస్తారు. (స్వ. వి.)

ఎమెరీ గర్జనములను లక్ష్యము చేయరాదు

బెజవాడ, ఆగస్టు 3:—

భారతదేశము విషయమై యిటీవల కామన్సుసభలో ఎమెరీగావించిన ఉపన్యాసముపై అభిప్రాయ మడుగగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడగు డా॥ పట్టాభి సీతారామయ్యగారిట్లు చెప్పిరి:—

ఎమెరీగారు బైట్ హాలు చెప్పినట్లు ప్రలాపించుచుండును. స్వజనమను, పరజనమను విచక్షణలేకుండ మాట్లాడుచుండటాక్కటే ఆతని పని. ఆతని గర్జనములను భారతీయులు లక్ష్యము చేయకుండ స్వాతంత్ర్యపోరాటము సాగింపవలెను. (స్వ. వి.)

విజయనగరం మహారాజ కుమార్‌గారు

కాశీ, ఆగస్టు 3:—

విజయనగరం మహారాజకుమార్ సర్ విజయారామగారు బొంబాయిలో జరుగు అ. భా. కా. కమిటీ సభకు ప్రేక్షకుడుగా వస్తున్నారు. ఆగస్టు 5 తేదీన ఆయన కాశీలో బయలుదేరి బొంబాయి వెళ్లును. అ. భా. కా. కమిటీ సభ ముగిసిన తరువాత సర్ విజయారామగారు యితర ఆంధ్రవాయకులతో సహా రాయలసీమ, ఉత్తరసర్కారులలో పర్యటనము గావించును. రెండు నెలలమీద ఆయన సంయుక్తరాష్ట్రములలో నుండెను.

రెండవ రంగము

రష్యావత్రికల ప్రచారము

మాస్కో, ఆగస్టు 3:—

యూరోపుపై దండెత్తి జర్మనీవి రెండవ రంగము కల్పింపవలెనని బ్రిటను అమెరికా ప్రజలు బహిరంగసభలలో చేయుచున్న తీర్మానములను రష్యాపత్రికలు "హిట్లరుపైన వెంటనే దెబ్బకొట్టవలెనని బ్రిటన అమెరికాల ప్రజలు కోరుట" ఈ మొదలగు పెద్ద శీర్షికలక్రింద ప్రకటించుచున్నవి.

తూర్పు రష్యాకోస్తా

(*)

యుద్ధరంగముగా మారవచ్చును

రష్యా జపాను అమెరికాల సన్నాహాలు

లండన్, ఆగస్టు 3:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

లండనుకు చేరిన వార్తలనుబట్టిచూడగా రష్యా తూర్పుభాగమగు సైబీరియా పై త్వరలో దండెత్తుటకు జపాను సిద్ధపడుచున్నట్లు తెలియుచున్నది. జపాను ఆక్రమించిన ఉత్తర చైనాకును, తూర్పురష్యాకు మధ్యనున్న సరిహద్దుదగ్గర జపాను గొప్ప సేనను ఉంచినది. ఉత్తర చైనాభాగమగు ఇన్నర్ మంగోలియాలో క్రొత్తసేనలను జపాను తెచ్చిపెట్టి గ్రేట్‌వాల్ అను పెద్ద గోడ ఉన్నచోట కోటలపంక్తులను నిర్మించుచున్నది.

10 లక్షల జపానుసేన

ఉత్తర చైనా తూర్పుభాగమగు మంచూరియాకును, తూర్పు రష్యాకును మధ్య సరిహద్దువద్ద సుమారు 10 లక్షల జపానుసేన ఉన్నది.

తూర్పు రష్యా కోస్తాపై కన్ను

మంచూరియానుండి బయలుదేరి తూర్పురష్యా కోస్తాప్రాంతమును ఆక్రమించుట ఈ సేనయొక్క సంకల్పము.

ఇటీవల తాను జయించిన మలయా, డచ్ ఈస్టిండీసు మొదలగు దేశములపై తనపట్టును బలపరచుకొనునంతవరకును, చైనానౌకనుంచి కలపరము బయలు దేరదీయజాలదనియు, దానిశక్తి పూర్తిగా సన్నగిల్లినదనియు నమ్మకము కల గుపరకును, రష్యాలో జర్మనులు జయించిన భాగములలో జర్మనులు స్థిరపడువరకును, జపాను బహుశః ఊరకుండును. ఆతర్వాత తూర్పురష్యాపై విజృంభించును. రష్యాతో తానుచేసికొన్న నిరాక్రమణపు ఒడంబడికను అప్పుడు పాటించదు.

రష్యా రక్షణ సన్నాహములు

జపానువల్ల ఏర్పడు ఉపద్రవమును నుండే ఊహించి రష్యాప్రభుత్వము తూర్పు రష్యాలో 6 లక్షల సైన్యమును ఉంచినది

అమెరికా జాగ్రత్త

తూర్పురష్యాకోస్తా ఉత్తర అగ్రమునకు ఉత్తర అమెరికా పశ్చిమోత్తర అగ్రమగు అలాస్కా చాలా

(1 వ కాలము చూడుడు)

చెకియాంగు యుద్ధము

చైనాసేనల తీవ్రప్రతిఘటన

అమెరికా కేంద్రమును ధ్వంసముచేయు ప్రయత్నం

చుంకింగు, ఆగస్టు 3:—

చెకియాంగ్ కోస్తాలో పింగ్‌యాంగుకు దక్షిణంగా దిగిన జపానీయసేనలకు చైనీయులు మొండిగా తీవ్రప్రతిఘటన నొసగి పోరాటము జూలై 28 వ తేదీమధ్యాహ్నం వరకు సాగెను. అప్పటికి జపానీయులకు విశేషనష్టము కలిగినందున వారు తమ యుద్ధనౌకలకు వెళ్లిపోయిరి.

జెంచోకు పశ్చిమం గానుండు చింగ్హీనను జూలై 28 వ తేదీని ఆక్రమించిన మీదట చైనీయులా పట్టణంపై తిరుగుదాడి గావించి 24 గంటల పోరు జరిగిన మీదట తిరిగి పట్టుకొనిరి. జపానీయులు వాయవ్యమునకు ఉపసంహరించిరి. జూలై 30 వ తేదీన చైనీయు జెంచోకు పశ్చిమంగాగల ప్రధానస్థావరములను కొన్నిటిని పట్టుకొని జెంచోరేవుకు సమీపప్రాంతమున యిపుడు జపానుసేనలతో పోట్లాడుచున్నారు.

దక్షిణచెకియాంగులో లిషూయికి పశ్చిమం గానుండు సుంగ్యాంగుమీదికి లుంగ్యూలిషూయి నుండి జపానుసైన్యములు వస్తున్నవి. ఇక్కడ తీవ్రపోరాటము జరుగుచున్నది. జపానీయులు జూలై 29 వ తేదీని సూయిచాంగ్‌ను పట్టుకొనిరి.

శత్రువులోగమనాన్ని అడ్డుట

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

చెకియాంగు కిమాంగ్సీ యుద్ధరంగము మనసేనలు శత్రువుయొక్క ప్రముఖ్యస్థావరములను భేదించి యనవిసముద్రంమీదుగా సైనికసహాయ్యము శత్రుసేనలు నిరీక్షించుచున్నవి. శత్రువు ఊపిరిఆడేందుకు వ్యాధినొసగకుండా మేము తిరుగుదాడులు సాగిస్తూ ఉన్నాము.

చెంగుసియాంగుకు యీశాఖ్యముగా టహంగ్‌కొండ ప్రదేశమున మూడు ముఖములుగా శత్రువు దాడిసాగిస్తున్నాడు, ఈ దాడులను ప్రతిఘటింప మేము సిద్ధంగనే యున్నాము. పార్శ్వమునుండి పోటువల్ల కొన్నిరోజులలోనే శత్రువు ఓడిపోగలడు.

లుంచ్వాన్ మీద విమానదాడులు

బొంబాయి, ఆగస్టు 3:—

లుంచ్వాన్ పట్టణము ఆగస్టు 16 తేదీ ఫ్లాగ్‌ఎగిరవచ్చిన జపానీయ విమానాలనే విమానదాడులు శత్రువిమానాలు పట్టణము నడిభాగమున 21 బాంబులు అనేక చిచ్చుబాంబులు విసరెనట. భవనాలు వెయ్యింటికిపైగా నాశమయ్యెను. సివిలియను ప్రజలనేకులు మరణించిరి.

అమెరికా వైమానికస్థావరం నాశనంచేయు జపానుయత్నం

చుంకింగ్, ఆగస్టు 3: —

అమెరికా వైమానిక స్థావరమగు హెంగ్యాంగు వైమానికశిబిరమును నాశనము చేయుటకు జపానీయులు లోక ప్రత్యేకవైమానికదళమును నియమించినట్లు నమ్మబడుచున్నదని యిటీవల ఈ స్థావరంమీద జరిగినదాడుల వివరాలను నొసగుచూ అమెరికను ప్రకటన తెలుపుచున్నది.

హెంగ్యాంగ్ వైమానిక శిబిర రక్షణ నిమిత్తమై ఇంటానికి 119 శత్రువిమానాలు ప్రయత్నించెను. ఈ అమెరికను వైమానికస్థావరం తుడిచివేయుటకు నుంచిరకంటిలో పోరాట విమానాలు బాగా శిక్షణంపొందిన వైమానికులు కల ఒక ప్రత్యేకదళమును జపాను సమకూర్చియున్నట్లు నమ్మబడుచున్నది. ఒకదాడిలో రెండు అమెరికను విమానాలు 23 శత్రుపోరాటవిమానాలను ఎగుర్కొని అవి ఎక్కువ సంఖ్యగల శత్రువిమానాలతో పోరాడవలసిన కష్టపరిస్థితినుండి తప్పించుకొనుటకు పూర్వం రెండు శత్రువిమానాలను కూల్చెను.

(7 వ కాలము తరువాయి)

పర్గర. ఇంకా కొంచెం దక్షిణమున ఉభయ కోస్తాలమధ్య అలూషియను దీవులున్నవి. కాబట్టి తూర్పు రష్యాకోస్తా జపానువారి స్వాధీనమైనచో అలాస్కామీద దండెత్తెడలుటకు జపానుకు అవకాశము చిక్కుననియు, అలాస్కా తనచేతిలో నున్నంతవరకు అచ్చటి నుండి జపానుపై దెబ్బకొట్టు అవకాశము తనచేతిలో నుండుననియు అమెరికా సంయుక్తరాష్ట్రములు గుర్తెరుగకపోలేదు. గుర్తెరుగుటవల్ల అలాస్కాలోను, అలూషియను దీవులలోను 15 కోట్ల డాలర్లను ఖర్చుపెట్టి విమానాశ్రయములను నౌకాశ్రయములను, సైనికస్థావరములను నిర్మించు పనిని చాలాశ్రద్ధతో కొనసాగించుచున్నది."

తొలి యుద్ధము

రష్యనులు జర్మనులపై ఫిరంగులు పేల్చుచుండిరి

మాస్కో, ఆగస్టు 3:—

రష్యనులు జర్మనులపై ఫిరంగులు పేల్చుచుండిరి. రష్యనులు జర్మనులపై తుపాకులు కాల్చుచుండిరి. రష్యనులు జర్మనులపై బాంబులు వేయుచుండిరి. రష్యనులు జర్మనులపై విమానములు నడుపుచుండిరి. రష్యనులు జర్మనులపై పోరాడుచుండిరి. రష్యనులు జర్మనులపై పోరాడుచుండిరి. రష్యనులు జర్మనులపై పోరాడ

కావలెను

అనంతపురం మునిసిపాలిటీ

మునిసిపల్ హైస్కూలులో, రూ. 30-2/2-50-గ్రేడుపైని, 4 మాసములు పనిచేయుటకు ఒక కమ్యూనియల్ ట్రైయినింగ్ ఇన్‌స్ట్రక్టరు కావలెను. దరఖాస్తులు ది 12-8-42 తేదీలోపుగా కమీషనరు గార్కి చేరవలెను.

కమీషనరు.

ప్రకటన

గొల్లపల్లి యస్టేటులోని కామర్సు పూడి, పల్లెల్లపూడి, కొయ్యూరు, దిగపల్లి, పోలసానిపల్లి మొఖాసా, జంగంగూడెం, దేవరగుంట, కాట్రేనిపాడు, చిరివాడ, పెదపాడు భూములు, మచ్చిలీపట్టణం గ్రామాదులకు 16-8-42 తేదీని రిజిష్టరీక్రయ దస్తావేజు రీత్యా శ్రీయుత చాగంటి కైలాసరావుపంతులు జమీందారుగారికి విక్రయించియున్నాము గాన, పదవ గ్రామములవారు పట్టాదారులు యింతటి లగాయతు అనగా సన్ 1342 ఫసలీవరకు క్రయదార్లగు శ్రీయుత చాగంటి కైలాసరావు పంతులు జమీందారుగారికి క్రమముగా చెల్లించుచుండవలెనని, పదవ గ్రామములకు సంబంధించిన రసీదులకు, మొఖాసాదార్లు పట్టాదారులు యావన్మందికి యిందుమూలముగా తెలియజేయవలెనని.

గొల్లపల్లి 4-7-42 } శ్రీమన్నారాయణ అప్పారావు గొల్లపల్లి జమీందారు.

హ్యులెట్స్ మిక్చరు

అజీర్ణమునకు

మరియు అన్నివిధములగు

వేగులు

కడుపు జబ్బులకు

60 సంవత్సరములుపైగా వాడుకలోనున్న అమోఘనివారిణి.

మంచి కెమిస్టు లందరివద్దను 4 ఔ॥ 10 ఔన్సుల సీసాలలో దొరకును.

అసమానమైన



రేడియం ఎమరీ తగిన గ్రేడ్ గ్రేయిలలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ లైనులు, పిండి పరలు, ఎమరీ షీటు, ఎమరీ సర్ఫేస్ తయారు చేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, మెలెక్ట్రోప్లేటింగ్, వాల్వ్ గ్రైండింగ్ మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు, గోతి బిల్డింగ్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దినుసులకు కొంపను.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, ఎం నూరి వీరయ్యవీధి, బెజవాడ.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ బ॥ నవమి 1942 సం॥ ఆగస్టు 5 బుధవారం

బు॥ న రా 8-24 కృ రా 2-2 వర్జ్యం ప 1-1 మొ 2-45 కు.

బ॥ దశమి ఆగస్టు 6 గురువారం

గు॥ ద రా 10-5 కో లె 4-24 వర్జ్యం రా 7-37 మొ 9-23 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ ఆగస్టు 4 తేది మంగళవారము

నష్టపరిహారములు

యుద్ధకార్యముల కొరకు అధికారులు ప్రజల సొంత ఆస్తులను స్వాధీనపరచుకొనుటయం దనుసరించుచున్న పద్ధతులవలన ప్రజలకు గలుగుచున్న కష్టములగురించి కాంగ్రెసు కార్యసంఘమువారు గత సమావేశమునందు గావించిన తీర్మానమును పురస్కరించుకొని ప్రభుత్వమువారి రిపుడు దీర్ఘమగు ప్రకటనను గావించిరి. కాంగ్రెసు కార్యసంఘము వారా తీర్మానమున, ప్రభుత్వము వారు ఆస్తులను లాగుకొనినపుడు న్యాయమగు నష్టపరిహారమును, చెల్లింపవలెననియు, అటుల చెల్లించుటయం దాలస్య మొనర్పరాదనియు, పరిహార మొత్తమును గురించి వివాదము లేర్పడినచో, పరిష్కరించుట కొక 'ట్రిబ్యునలు' నేర్పరుపవలెననియు సూచించిరి. పరిహారమును చెల్లింపనిచో, తమ ఆస్తుల స్వాధీన పరుపవలదని గూడ ప్రజలను హెచ్చరించిరి. ప్రభుత్వమువారి రిపుడు గావించిన ప్రకటనయందు "నష్టపరిహారమును నిర్ణయించుటయందు, కార్యసంఘమువారు సూచించిన పద్ధతులు ప్రభుత్వమువారిచే నిబంధనలరూపమునను ఆచరణయందును గూడ అంగీకరింపబడె"ననియు, "నష్టపరిహారమును చెల్లించుటయం దనవసరమగు చిక్కుగాని ఆలస్యము గాని కలుగకుండజూచుటకు ప్రభుత్వమువారు సకలవిధముల ప్రయత్నించుచున్నార"నియు దెలుపుట సంతోషదాయకము. పరిహార మొత్తము తత్క్షణమే చెల్లింపబడు ననియు, పరిహారమును గురించి వివాద మేర్పడినపుడును, పరిహార విషయమై నిర్ణయమాలస్యమగు నని తోచినపుడు గూడ, కొంత మొత్తమును వెంటనే చెల్లించుట కుత్తరువు లొసగబడె ననియు ప్రకటనయందు గలదు.

ఈ ప్రకటనయం దుదహరింపబడిన ఏర్పాటులన న్నిటిని సరిగ అమలుజరుపుచో, ప్రజల కష్టములు చాలవరకు తగ్గునని చెప్పవచ్చును. కాని, ప్రజలచే జీవనోపాధిగ నుపయోగించుకొనబడు చున్న సొకలు మొదలగువానిని ప్రభుత్వమువారు దీసుకొనినపుడు, సొకలఖరీదు నొసగుటయెగాక, అట్టివ్యక్తులు నిరాశ్రయులై పోకుండజేయుటకు ఇతర జీవనోపాధుల కల్పింపవలె ననియు అది సాధ్యముగానిచో, వారికి అలవెన్సుల నొసగుచుండవలె ననియు కార్యసంఘమువారు సూచించియుండిరి. అధికారులు వ్యక్తుల జీవనోపాధుల తొలగించినపుడు, వారి జీవనమున కిట్టి ఏర్పాటుగావించుట, తమవిధి. ఈ విషయమై, ప్రభుత్వమువారు తమ ప్రకటనయందు ఇట్టి వ్యక్తులకు ఇతర పనుల కల్పించుటకు ప్రయత్నించెద మని వాగ్దాన మొనర్చిరే గాని, అట్టి ప్రయత్నములు సఫలముగా నపుడు అల్లవెన్సులనొసగు విషయమై స్పష్టముగ నేమియు దెలుపకుండుట విచిత్రముగ నున్నది. ఇటులనే—నష్టపరిహార వివాదములపరిష్కారమునకు ట్రిబ్యునలు నేర్పరచు విషయమున గూడ ప్రభుత్వమువారేమియు దెలిపియుండలేదు. ఇట్టి విషయములను ప్రభుత్వము వారు పూర్తిగ తమ అధికార వర్గమునకు వదలివేయుట న్యాయము గాదు. ఆ యధికారుల నిర్ణయములు సాధారణముగ ప్రభుత్వమువారికే అనుకూలముగనుండు నని ప్రజలు భావించుట కెక్కువ అవకాశము గలదు. ఇట్టి వివాదముల పరిష్కరించు వారు ఉభయ పక్షముల వారికిని గూడ విశ్వాసము కొల్పువారుగ కుండుటవసరము. ప్రభుత్వమువారి రెండు విషయములను గూడ పునరాలోచించి కార్యసంఘ సూచనల నంగీకరించుచో, ప్రస్తుతము వ్యాపించుచున్న అసంతృప్తి చాలవరకు తొలగగలదు.

అల్లరుల సమయమున ఆత్మరక్షణకొరకు ప్రజలు నెలకొల్పుకొనుస్వచ్ఛందసేవకదళములయెడల అధికారు లవలంబించుచున్న ప్రతికూలవైఖరిని సమర్థించుచు, ప్రభుత్వమువారి ప్రకటనయందు అనుసరించిన వాదధోరణి యెవరికి గానిరుచ్చునని తలంపము. ఆత్మరక్షణకు ప్రతివ్యక్తికిని కొన్నిహక్కులు గలవని ప్రభుత్వము వారి ప్రకటనయం దంగీకరించిరి. కాని "ప్రజారక్షణ పేరుతో, శాంతిభద్రతల రక్షించు విషయమున ప్రభుత్వమునకు గల బాధ్యతను తామేవహించి, పోటీప్రభుత్వము నేర్పరుచుట కుద్దేశింపబడిన ప్రైవేటు సైనికదళముల నేర్పరుచుటను మాత్రమే తాము సహించుట లేదనిప్రభుత్వము వారు దెలుపుచున్నారు. ప్రైవేటు సేనల నిర్మించు ప్రయత్నముల ప్రతిఘటించుటయందు ప్రభుత్వవైఖరి సెవరును కాదనజాలరు. కాంగ్రెసు వారాక్షేపించినది అదిగాదు. చాలా ప్రాంతములలో-అందు ముఖ్యముగ శత్రుదాడుల భయ మధికముగనున్న రాష్ట్రములలో- ప్రజలు దౌర్జన్యరహితపద్ధతులలో శాంతిదళముల నేర్పరుచుకొనుటకు ప్రయత్నించుచున్నారు. ఆ దళములకు ఆయుధములు గాని, సైనికులకు ఒసగబడు కవాతు గాని యుండదు. నిరాయుధము లగు నిట్టి శాంతిదళములను "సైనికపటాలము"లతో పోల్చుట గాని, అవి పోటీ ప్రభుత్వము నేర్పరుచుట కుద్దేశింపబడినవని నుడువుట కంటె గాని విపరీతముండదు. అయినను, అధికారు లిట్టి శాంతిదళములను నిషేధించిన నిదర్శనము లీ రాష్ట్రమున చాల గలవు. ఇట్టి చర్యలవలన, దేశాపాయకర మగు పరిస్థితులలో ప్రజలు నిస్సహాయులై సులభముగ దుండగీండ్ర కెర గావలసివచ్చును. అందుచే, ఆ యుధములు గాని సైనిక కవాతు గాని లేకుండ దౌర్జన్యరహిత మగు శాంతిసైనికదళముల నేర్పరుచుకొనుటయందు, ప్రజల కిపుడుగల ప్రతిబంధకములను, ప్రభుత్వమువారు వెంటనే తొలగించవలసి యున్నది.

యుద్ధావసరములు

—ఆస్తుల స్వాధీనం

ప్రభుత్వమువారు అవలంబించుచున్న విధానపు వివరణ

కాంగ్రెసు కార్యసంఘం తీర్మానానికి ఇండియాప్రభుత్వం సవాధానం

ఢిల్లీ, ఆగస్టు 3:—

ఇండియా ప్రభుత్వంవారీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

యుద్ధసందర్భంలో ఇండియాలో సివిలు మిలిటరీ అధికారులు చేస్తున్నకొన్నియేర్పాటులను ఆక్షేపిస్తూ 10-7-1942 వ తేదీ భారతకాంగ్రెసు కార్యసంఘమువారొక తీర్మానమునుచేశారు. శత్రువులు ఇండియామీదికి యుద్ధానికి వచ్చేయెడల వారిని ప్రతిఘటించుటకు యిటువంటి యేర్పాటులను చేయకతప్పదు. వీటివల్ల అన్నిదేశాలలోను కూడా ప్రజలకు కొన్నియిబ్బందులు కలుగక మానవు. కొన్ని స్థలాలలో ప్రజలకు అనవసరమైన యిబ్బందులు కూడా కలిగివుండవచ్చును. వీలైనంతవరకు ప్రజలకు యిబ్బందులు కలుగకుండునట్లు చేయుటయే ఇండియా దొరతనమువారి ముఖ్యాభిప్రాయము.

కాంగ్రెసు తీర్మానం

ఈ యేర్పాటులవల్ల ప్రజలకు కలిగిన యిబ్బందులను భారత కాంగ్రెసు కార్యసంఘమువారు తమ రాజకీయ ప్రచారముకొరకు యీ తీర్మానములో వుపయోగించుకొన్నారు. ప్రజలు దొరతనమువారి ఉత్తరువులను తిరస్కరించవలెనని కూడా వీరు సలహాచెప్పారు. ప్రజలు వీరి సలహాప్రకారము పనిచేసినయెడల ప్రజలకున్ను అధికారులకున్ను సంఘర్షణము విధిగా కలుగుతుంది.

ఇండియా దొరతనమువారికిన్ని రాష్ట్రీయ దొరతనమువారికిన్ని ఈ విషయమై కొంతకాలము నుంచి మిక్కిలి తరుచుగా వుత్తర ప్రత్యుత్తరములు జరుగుతూవున్నాయి. ప్రజలకు యిబ్బందులు కలుగకుండా చేయుటలోను నిజమైన ప్రజలపక్షాన్యాయములను విచారించి వారికి న్యాయమును కలిగించుటలోను రాష్ట్రీయ దొరతనములవారుకూడ చాలాశ్రద్ధగానే పని చేస్తున్నారు.

నష్టపరిహారంగూర్చి కాంగ్రెసు సూచన

నష్టపడినవారికి అధికారు లియ్యవలసిన పరిహారములను గురించి కాంగ్రెసు కార్యసంఘమువారు తీర్మానములో విపులముగా వ్రాశారు. ఇవి న్యాయశాస్త్ర ప్రకారము కూడా సరియైనవే. వీటిప్రకారమే యిప్పుడు పనులు జరుగుతూవున్నాయి. రాష్ట్రీయ దొరతనములవారి సిద్ధాంతములను చాలశ్రద్ధతో అనుసరిస్తున్నారని వారివద్దనుంచి వచ్చిన రిపోర్టులవల్ల తెలుస్తున్నది.

ప్రభుత్వమువారు అవలంభించుచున్న విధానం

1. ఆస్థలములోనే తక్షణమే అధికారులు ప్రజలకు నష్టపరిహారద్రవ్యము నియ్యవలెను.

2. సొత్తులయొక్క నిసలైన ఖరీదును పరించిన్నీ కలిగిన యిబ్బందిని గురించిన్నీ కూడా ఆలోచించి చాలా ఉదారభావముతో యీ ద్రవ్యము నిస్తూవుండవలెను.

3. సైనికాధికారులు వక్కభవనమును వశపరుచుకోగోరినప్పుడున్ను దానిని ఖాళీ చేయవలెనని ప్రజలను కోరదలచినప్పుడున్ను మిక్కిలి అర్జంటుగా పనులు జరగవలసివున్న యడలను ప్రత్యేక పరిస్థితులలోను తప్ప మిలిటరీవారు ముందుగా సివిలుశాఖవారికి వ్రాయవలెను.

4. ఈ విషయములో ప్రజలకు యెంత హెచ్చుకాలముపరకూ గడువిచ్చుటకు వీలవుతుందో అంత హెచ్చుకాలముపరకు కూడా గడువియ్యవలెను.

5. రెండు పనులున్ను జిల్లాకలక్టరు పరిశీలన కిందనే జరగవలెను.

6. సిసలైనఖరీదును నిర్ణయించుటలోను ఆ మొత్తము నిచ్చుటలోను ఆలస్యము జరిగే యెడల ముందుగా తగినంత మొత్తమును వారికి (అడ్వాన్సు) ఇయ్యవలెను.

7. ప్రజలు రమయిష్టు మొదలైనవాటిని వదలిపోవుట తప్పనిసరియే అని అధికారులు నిర్ణయించినపుడు ఆలాగు వెళ్లిపోయేవారికి కావలసిన ఖర్చులనిమిత్తం తగినంత మొత్తమును కలెక్టరు లియ్యవలెను గనుక యిందునిమిత్తము ఉన్న అధికారులు తగినంతధనమును కలెక్టరులవద్ద వుంచవలెను. ముఖ్యముగా ముసలివాళ్లన్నీ బలహీనులన్నూ జబ్బుమనుష్యులకున్ను యెక్కువ సౌకర్యములను చెయ్యవలెను. ఇతరస్థలాలలో వీరికి పనులులభించేలాగు చెయ్యవలెను. వీరునివసించుటకు తాత్కాలికముగా బసలను సమకూర్చవలెను. వీరు యిష్టపడుకొనుటకు స్థలములను, వ్యవసాయము చేయుటకు భూములనుకూడా సమకూర్చవలెను.

8. పడవలను తీసుకోవలచినప్పుడు ప్రజలకు ముఖ్యముగా కావలసిన (ఎస్సెన్షియల్) వాటిని తీసుకోగూడదు. వీలైన స్థలములలో తాత్కాలికముగా పెరిమిట్లు నియ్యవలెను.

9 నష్టపరిహార మొత్తమును నిర్ణయించవలసిన అధికారులు వ్యవహారసరళి ప్రకారము అతిశీఘ్రకాలములోనే దానిని నిర్ణయించవలెను.

10. ఇటువంటి ప్రాంతములలో ప్రజల ఫిర్యాదులను వినుటకున్ను న్యాయమైన మొత్తములను నిర్ణయించుటకున్ను ఆ మొత్తములను వెంటనే ప్రజల కిచ్చుటకున్ను కార్మికులకు కావలసిన సౌకర్యములను సమకూర్చుటకున్ను స్పెషలు మేజస్ట్రేటులు వుండవలెను.

జిల్లాకలెక్టర్లకు ప్రత్యేకాధికారము

ప్రజలకు అన్యాయము జరుగకుండా చూచుటకు ఇండియా దొరతనమువారు జిల్లాకలక్టరులకు ప్రత్యేకాధికారములను కూడా యిచ్చివున్నారు. ఈ విషయములలో కలక్టరులు మామూలు పద్ధతుల ననుసరించ నక్కరలేదు. మామూలు రసీదు పుచ్చుకొని వెంటనే రూపాయల నిచ్చివేయవలెను.

ధరనుగురించి కలక్టరు ముందుగా స్వంతదారునితో బేరమాడవలెను. తాత్కాలికమైన మొత్తమునకు స్వంతదారుడంగీకరించిన యెడల వదంబడిక వ్రాయించుకోవలెను. కలక్టరు వెంటనే ట్రెజరీనుంచి ధనమును తెప్పించి స్వంతదారున కిచ్చుటకుకూడా కలక్టరు కధికారమియ్యబడెను. కలక్టరు / అక్కౌంటు శాఖవారి యనుమతిని బడయనక్కరలేదు. వీడవారికి 100 కి 80 రూపాయల వరకు కలక్టరు అడ్వాన్సు నియ్యవచ్చును. నెలకింత అని ప్రతినెలలోను యియ్యవలసి వచ్చినప్పుడు ఆరునెలల మొత్తమును ముందుగా వక్కసారే యియ్యవచ్చును.

విమానశాలను కట్టించే స్థలాలలో వున్నవారినే ఆపనులలో నియమించవలెను అని అధికారులకు తెలంపబడెను.

యుద్ధానంతరం స్థలాలను వాపసుచేయుట

యుద్ధము ముగిసిన తరువాత యీ స్థలములను మళ్లీ స్వంతదారులు కోరితే వారికిచ్చివేయుటకు తగిన యేర్పాటులు కూడా చేయబడును.

వివిధరాష్ట్రాలలో స్థితి

మదరాసు ప్రెసిడెన్సీలో నిర్ణయించబడిన నష్టపరిహార మొత్తముల విషయములో వివాదలు కలగనేలేదు. బొంబాయి ప్రెసిడెన్సీలోని యేర్పాటులు సంతృప్తికరముగా వున్నాయని పత్రికలువ్రాశాయి. బెంగాలులో చాలాచిక్కులు కలుగుతున్నాయిగాని అధికారులు చాలా శ్రద్ధగానే పని చేస్తున్నారు. పడవలను తీసుకోవలసి వచ్చినప్పుడు పడులలో స్టీమరులమీద రాకపోకలను యేర్పాటు చేస్తున్నారు.

ఆసాములో మిలిటరీశాఖవారు సివిలుశాఖవారితో ఆలోచించకుండానే పనిచేసినందున కొన్ని వివాదలు కలిగాయిగాని వాటిని అధికారులు సరిచేస్తున్నారు.

సరకులకు ఇబ్బంది

ఇప్పుడు అన్నితావులలోను ముఖ్యమైన సరకుల ధరలు చాలా హెచ్చుగా వున్నాయి గోడుమలు, చక్కెర, పుప్పు, కిరసనాయిలు మొదలైనవి దొరకడం చాలా కష్టంగా వుంది. వాటిని అన్ని రాష్ట్రాలకు పంపుటకు ఇండియా దొరతనమువారు శక్తివంచన లేకుండా అన్ని యేర్పాటులు చేస్తున్నారు. పర్తకులున్నూ లైసెంసులు పుచ్చుకోకుండా నిలవచేస్తున్నారు. ఇటువంటివారిమీద అధికారులు కఠినమైన చర్యను విధిగా జరుపుతారు. వీరిలాగుచేయగూడదని పలుకుబడిగల నాయకులు వీరికి నచ్చజెప్పవలెను. ఇందువల్ల కోట్లకొలది ప్రజలకు మిక్కిలి అధికమైన యిబ్బంది కలుగుతూవుంది.

రక్షణసంఘాలు

ప్రజలసొత్తులను ప్రాణములను కాపాడుటకు యేర్పడిన వలంటీరుదళములు మొదలైన సంఘములకు అధికారులెట్టి నిరోధములను కలిగించుటలేదు.

కాని అనధికారులు మిలిటరీదుస్తులను ధరించగూడదు. మిలిటరీస్త్రీలను చెయ్యగూడదు. అని దొరతనమువా రాజ్ఞాపించారు. దీనికి తగినకారణాలున్నాయి.

గ్రామరక్షణ సంఘములను ప్రోత్సాహపరచవలె నని ఇండియా దొరతనమువారి రాష్ట్రీయదొరతనములను కోరారు.

లాఆర్డరులను వశపరుచుకొని పారలు గవర్నమెంటు చేర్పరచవలెనను దురుద్దేశముతో కొన్ని సంఘములవారు పనిచేస్తున్నారు. వీనిని దొరతనమువారు సహించరు.

శ్రీ ఆణేగారికి సన్మానం

అరాచకంలేకుండా చూడమని ఆయన హితవు

ఐకమత్యం అత్యంతం అవసరం

చెన్నపురి, ఆగస్టు 4:—

'దేశంలో గనుక అరాచకం చెలరేగితే మన స్వాతంత్ర్యాశయాలన్నీ పట్టి స్వప్నతుల్యాలయిపోతాయి. అందువల్ల మీ దేశభక్తి, ఉత్సాహం, శక్తియుక్తులు దేశదౌర్భాగ్యానికి దారితియ్యకుండా చూడాలి. ఈ శక్తులన్నీ స్వాతంత్ర్య భావోదయానికి దారితీసేట్లు ప్రయత్నించాలి' అని గౌ॥ ఎం. ఎస్. ఆణేగారు నిన్న సాయంత్రము లాడ్ గోవిందదాస్ గారియింట్లో రాయపేటలో ఇచ్చిన సన్మానానికి సమాధానంగా చెప్పారు.

గోవిందదాసుగారు భారతీయుల భద్రత శ్రేయానికి ఆణేగారు సర్వ విధాల కృషి చెయ్యాలని చెప్పారు.

ఆణేగారు సమాధానం ఇల్లా చెప్పారు. అ.భా.కాం. సంఘం 7 వ తేదీన బొంబాయిలో సమావేశమౌతోంది. పరిస్థితులలో అప్పటికేమైనా మార్పు సాధ్యం గావచ్చు. ఏవ్యక్తిపై భక్తికారణంగాగాని నినబాలక సంప్రదాయాలకు దాసులయ్యేందుకు సమయంగాదు. ఒక కార్యక్రమంవల్ల దేశంలో అరాచకం వస్తుందంటే అది అవలంబించతగనా అని మనం ఆలోచించాలి. ఏదో సంస్థ ఎవరోవ్యక్తి చెప్పినట్లు చేద్దామనే భావంపోవాలి.

జిన్నాగారిపైఖరివల్ల దేశాభివృద్ధి కొంతవరకు కట్టిపెట్టబడినమాట సత్యమే. దేశంలో ఐకమత్యం అత్యంతం అవసరమైన ఈ సమయంలో విభేదాభిప్రాయాలు విపరీతంగా ఉండటం మన దౌర్భాగ్యమే అవాలి. అయితే ఐక్యసాధన కనేకమార్గాలున్నాయి ఏ మార్గం సులభసాధ్యమో మనము తరచి చూడాలి?

వెంకటాచలంచెట్టిగారు అభినందనాలతో సభ ముగిసింది.

ఆణేగారు నిన్నరాత్రి నేలం విజయరాఘవాచారిగార్ని చూడటానికి వెళ్లారు.

రక్షణార్థులకు అలవెన్సు

శ్రీమతి అమ్ము శ్రీమతి మంజు భాషిణిగారలు నిన్న మధ్యాహ్నం సెక్రెటేరియట్‌లో రక్షణార్థులకు అలవెన్సులు త్వరగా ముట్టేట్టు చూడాలని ఆణేగారిని చూచిచెప్పారు. అనాథలగు స్త్రీలవిషయం కొంచెం కారుణ్యదృష్టి జరపాలన్నారు.

ఈ సందర్భంలో అధికారులు రాష్ట్రీయ ప్రభుత్వాల కోసంగబడినవనీ, స్త్రీలవిషయం ఆలోచిస్తామనీ చెప్పారు.

రక్షణార్థుల శిబిరంలో ఉన్నఏర్పాటుల సందర్భంలో అధికారులు అనధికారులు చేస్తున్నకృషిని ఆయన ప్రశంసించారు.

మదరాసులో కాందిశీకుల ఆదరణ

గౌ॥ ఆనేగారి ప్రశంస

మదరాసు, ఆగస్టు 3:—

ఒరిస్సా సభ్యుడు గౌ॥ యం. యస్. ఆణేగారు యీ వారాళ మదరాసులో కాందిశీకుల మకాములను దర్శించి కాందిశీకులకు మదరాసులో జూపబడుచున్న ఆదరణ సహాయముగూర్చి యీ క్రింది అభిప్రాయములు తెలిపిరి. ఈ కార్యమును హిందూ ముస్లింసంస్థలు కలిసి నిర్వహిస్తున్నందుకు నాకు సంతోషముగ నున్నది. ప్రత్యేక సంఘాలవారికని వేర్వేరు మకాములు లేవు. శ్రీమతి అమ్ముస్వామినాథన్, శ్రీమతి మంజుభాషిణివంటిస్త్రీలు, శ్రమలుపోర్చి ఈ కార్యములు నిర్వహించి మార్గదర్శకులై యున్నారు. కాందిశీకులకవలయు సౌకర్యాలు చక్కగా యివ్వబడుచున్నవి. అని ఆణేగారు అభిప్రాయంతెలిపిరి.

గౌ॥ ఆణేగారు నేటిరాత్రి నేలూరుకు వెళ్లిరి. (అ. ప్రె.)

సెనెటుకు నామినేషను

ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని ఆగస్టు 1 వ తేదీ నుంచి ఒకసంవత్సరం సెనెటుకు నామినేటు చేసినట్లు రిజిస్ట్రారు వ్రాస్తున్నారు.

గవర్నరు పర్యటన

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు ఆయన పతి 6 వ తేదీ కోయంబత్తూరు వెడతారు. 8 వ తేదీ పొల్లాచి, మధ్యాహ్నానికి ఊటీ చేరుకుంటారు.

సర్ సి. పి. ఛార్జి గెజెటు

న్యూఢిల్లీ, ఆగస్టు 3:—

ఇండియా గెజెట్ ప్రకటన:—

సర్ సి. పి. రామస్వామియ్యర్ గారు ఇవాళ మధ్యాహ్నం వైస్రాయి కార్యనిర్వాహక సభ్యుడుగ ఛార్జి తీసికొన్నారు. సర్ సి. పి. మద్రాసునుంచి టెలిఫోనుద్వారా ఛార్జి తీసికొని ఢిల్లీ వెళ్లారు.

నేతగాండ్రకు నూలు సప్లయి

ఆగస్టు 3 —

ప్రభుత్వప్రకటన:—నేతగాండ్రకు నూలు సప్లైకి ఇండియాగవర్నమెంటువారు ఏర్పాటు చేసిన స్కీము ఆగస్టు 15 వ తేదీ నుంచి ఈ రాష్ట్రంలో అమలులోకి వస్తుంది. పంపకం అంతా లైసెన్సు పుచ్చుకున్న వ్యాపారులద్వారాగాని మిల్లులద్వారాగాని జరుగుతుంది. లైసెన్సులేకుండా వ్యాపారం చెయ్యరాదు. ప్రావిన్షియల్ యారక్కమిషనరు చేలైసెన్సుపొందినవారు తప్ప, ఒకమిల్లు తరుపు ప్రతినిధిగనున్నతప్ప నూలువ్యాపారం చెయ్యరాదు. స్వంతంగాగాని, ఇంట్లోనికి వడికిన నూలు వ్యాపారానికి ఇవి వర్తించదు. దరఖాస్తులు నిర్ణీతరీతిని చేరవలెను. అవి డెప్యూటీ తహసీల్దార్లు, తహసీల్దార్లు కలక్టర్ల కచేరీలలో దొరకును వ్రాసి దరఖాస్తుపంపుకొనుటకు ఆక్షేపణలేదు.

రష్యా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

వాటిని రష్యనులు వెంటవెంటనే ధ్వంసం చేయుచున్నారు.

వంతలకొలది జర్మనులు హఠాత్తుగా డాన్‌నదిలో పడిపోవుటచేత డాన్‌నదిరక్తమయమై ఎఱ్ఱగా ప్రవహించుచున్నది. ఒకపర్యాయం రష్యనులు ఫిరంగులను కాల్చుచుండగా జర్మనులు నదిదాటుచుచేయుండిరి. వారు యీవలిఒడ్డుకు దిగగానే సర్వనాశనం చేయబడిరి.

క్లెట్స్కయా రంగం

క్లెట్స్కయారంగములో జర్మనుటాంకులతోను విమానాలతోను కాల్బలంతోను ముందుకు దండెత్తుచున్నారు. కాని రష్యనులు వారిని వెనుకకు తరిమివేసిరి నిన్నపగలంతయు జరిగినయుద్ధంలో 2 వేలమంది జర్మనులు అచట మరణించిరి.

కిస్చెవస్కయా- సాల్స్కా రంగములో తీవ్రపోరాటము జరుగుచునే యున్నది.

సిమిలియాంస్కయావద్ద జర్మను పరాజయం

సింలియాంస్కయావద్ద జర్మను కాల్బల మొకటి వెనుకకు తరిమివేయబడెను. మరొక చోట రష్యను వాహనాదళము ఫిరంగులను కాల్చి 700 మంది జర్మనులను నాశనమొనర్చెను. మరొకచోట కాకసస్‌లోని కొస్సాకుజాతి సైనికులు 1,000 మంది జర్మనులను రూపుమాపిరి.

జర్మనులు చీమలవలె నేలమీద ప్రాకుచున్నారు

జర్మను సేనాని యగు వాన్ బాకుగారు క్రొత్త జర్మను సేనలను పంపుచున్నారు. వీని రష్యనులు కూడా తీవ్రంగా ప్రతిఘటించుచునేయున్నారు.

జర్మనులు డాన్‌నదిని దాటుటకై మెల్లిగా నేలమీదుగా చీమలదండువలె ప్రాకుచున్నారు. జర్మనులు చిన్న చిన్న బట్లుగా ఎవరికితోచినరీతి వారు నదిని దాటుచున్నారు.

జర్మనులవై జర్మనులే తుపాకులు కాల్చుట

జర్మనులు రష్యను సైనికుల దుస్తులను ధరించి మారువేషాలతో డాన్‌నది యీవలి యొడ్డునకువచ్చి చేరుచున్నారు. రష్యను సైనికులతో చేరి తాము కూడా రష్యనులవలెనే నటించుచు తాముకూడా జర్మనులమీదనే తుపాకులను కాల్చుచున్నారు. ఈ విధంగా యుక్తిగా రష్యనులను మోసగించుచున్నారు. ఆ ప్రాంతంలోనే విమానయుద్ధము విపరీతంగా జరుగుచున్నది. జర్మనులకు చాలావిమానాలు నష్టమయినవి.

జర్మనుటాంకులు విమానాల నష్టం

ఒక యుద్ధరంగంలో 8 జర్మను టాంకులు ధ్వంసం చేయబడెను. 250 మంది జర్మనుసైనిక ఆఫీసర్లు మరణించిరి.

క్లెట్స్కయాప్రాంతంలో 18 జర్మను విమానాలు నాశనం చేయబడెను.

కరీలియనురంగంలో కూడా పోరాటం

రష్యా ఉత్తరభాగమున కరీలియను రంగంలోను బ్రియాంస్కు రంగంలోను కూడా కొన్ని పోరాటములు జరుగుచున్నవి.

వేర్వేరు యుద్ధరంగములలో ఆగస్టు 2 వ తేదిని 50 జర్మనుటాంకులు, 300 జర్మను లారీలు సేనలతోను సామగ్రులతోను నాశనం చేయబడెను. 5 జర్మను పెట్రోలు లారీలు నాశనం చేయబడెను. జర్మను మరు సామగ్రిగల 4 కొంపలు ధ్వంసం యబడెను జర్మనుల విమానఫిరంగులు 60 నాశనం చేయబడెను రెండు జర్మను కాల్బలములు పూర్తిగా నాశం చేయబడెను.

జర్మనునావ నల్లసముద్రంలో ముంచబడెను

ఆగస్టు 3 తేదీ బాల్టిక్కు సముద్రంలో 6 వేలటన్నుల జర్మను రవాణా నావ యొకటి రష్యను యుద్ధనావలచే ముంచబడెను.

ఆంధ్రదేశ వార్తలు

నెల్లూరు

జూలై 27:—నెల్లూరులో సహకార సంఘముల డిప్యూటి రిజిస్ట్రారు జి. చంద్రశేఖరంగారు తెనరలు సప్లయి డిపార్టుమెంటు అసిస్టెంటు డైరెక్టరుగ డిల్లికి మార్చబడిరి. వీరు ఆగస్టునెల మొదటివారంలో డిల్లీకి వెళ్లెదరు. (స్వ. వి.)

చిల్లరిల్లు

నందిగామ, జులయి 27:—

నందిగాము తాలూకా చిల్లరెల్లు గ్రామంలో ఆంధ్రమహాసభ గ్రామసంఘం స్థాపింపబడినది. దీనికి అరవ రామవరపయ్యగారు అధ్యక్షులుగను సుంకర పాంబయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

వందిళ్ళపల్లి

జూలై 27:-నిన్న సాయంత్రము ఈ గ్రామములో చేసేత సహకారసంఘం రిజిష్టరు చేయబడినది. అధ్యక్షులు చల్లా లక్ష్మీపతి; దోనిపర్తి శిత్రప్రవాదరావు కార్యదర్శి; ఉపాధ్యక్షులు పృథివి పేరయ్యగారు; డైరెక్టర్లు నాచన వీరభద్రయ్య, పేరిశెట్టి వీరభద్రయ్య, నాచన కృష్ణభద్రయ్య, సుత్తి యోగీందయ్యగారు. (స్వ. వి.)

వినుకొండ

జూలై 28:—స్థానిక పంచాయతీబోర్డు 4 వ వార్డు ఎన్నికలో శ్రీ గోవాలంకా సుబ్బారావుగారు అంకారావుశ్రేష్ఠి, శ్రీ అనుముల వెంకటేశ్వర్లు శ్రేష్ఠి, శ్రీ మోటపాటుల సూర్యభద్రయ్య శ్రేష్ఠి లపై పోటీచేసిరి. శ్రీ గోనుగగన్నయ్య అంకారావుశ్రేష్ఠిగారు ఎక్కువ వోట్లుపడి గెలిచిరి. (స్వ. వి.)

కొల్లూరు

జూలై 27:—స్థానికబోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం 26-7-42 తేదీ సాయంకాలము లేపల్లె డిస్ట్రిక్టు బోర్డు మెంబరు శ్రీ టి. కాశీ. ఎం. పద్మశాలియయ్యగారి అధ్యక్షతన జరుపబడెను. జరిగినది పాఠశాలా ప్రధానోపాధ్యాయులు శ్రీ చెన్నుభొట్లబ్బాయి పాత్రికంతులుగారు పాఠశాలా నివేదిక చదివిరి. (జ. వి.)

తెనాలి

జూలై 27:-తెనాలి స్త్రీల క్లబ్బు వార్షికోత్సవము గ్రామ్తత్తనీరూపాలలోగల తెనాలిశారదా స్త్రీమతి కాచనపల్లి కనకమ్మగారి అధ్యక్షతన జరిగినది. శ్రీమతి, కొల్లాశివకపల్లి తాయారమ్మగారు స్త్రీల కర్తవ్యమునుగురించి, అధ్యక్షురాలు గృహిణిధర్మములనుగురించి ఉపన్యసించిరి. హిందీవిద్యార్థులచే పాటలు, అనుపాటకమును శ్రద్ధానంద హరిజనపాఠశాల విద్యార్థులచే తెలుగు నాటకము ప్రదర్శింపబడె! కార్యదర్శి నిమిత్త జనవిపిదపు శ్రీమతి డా॥ పద్మనాభం వెంకటనర్సమ్మగారి వందనములు లభించిరి. (స్వ. వి.)

బాపట్ల

జూలై 28-బాపట్లబోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా నున్న శ్రీ కొమర్రాజు రాజయ్యపంతులుగారు రిటైరగు అయినందున వారి బాపట్లబోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు వీరి గౌరవార్థము వీడ్కోలుసభ నొకదానిని ఏర్పాటుచేసి ఈ సభకు శ్రీ యస్. ఎ. పద్మాపకేశయ్యగారు అధ్యక్షతవహించిరి.

శ్రీ పి. సుబ్బారావు పంతులుగారు శ్రీ రాజయ్యపంతులుగారి చిత్రపటమును బహూకరించిరి. (స్వ. వి.)

నవాబుపేట

నందిగాము, జూలై 29:—

నందిగాము తాలూకా, నవాబుపేట గ్రామములో డి. మహాంతి మహాశయులు (కృష్ణా జిల్లాకలెక్టరు) గారిచే నిన్న సాయంకాలము లేపల్లె డిస్ట్రిక్టు బోర్డు మెంబరు శ్రీ టి. కాశీ. ఎం. పద్మశాలియయ్యగారి అధ్యక్షతన జరుపబడిన పాఠశాలా ప్రధానోపాధ్యాయులు శ్రీ చెన్నుభొట్లబ్బాయి పాత్రికంతులుగారు పాఠశాలా నివేదిక చదివిరి. (జ. వి.)

తెనాలి

జూలై 27:-తెనాలి స్త్రీల క్లబ్బు వార్షికోత్సవము గ్రామ్తత్తనీరూపాలలోగల తెనాలిశారదా స్త్రీమతి కాచనపల్లి కనకమ్మగారి అధ్యక్షతన జరిగినది. శ్రీమతి, కొల్లాశివకపల్లి తాయారమ్మగారు స్త్రీల కర్తవ్యమునుగురించి, అధ్యక్షురాలు గృహిణిధర్మములనుగురించి ఉపన్యసించిరి. హిందీవిద్యార్థులచే పాటలు, అనుపాటకమును శ్రద్ధానంద హరిజనపాఠశాల విద్యార్థులచే తెలుగు నాటకము ప్రదర్శింపబడె! కార్యదర్శి నిమిత్త జనవిపిదపు శ్రీమతి డా॥ పద్మనాభం వెంకటనర్సమ్మగారి వందనములు లభించిరి. (స్వ. వి.)

బాపట్ల

జూలై 28-బాపట్లబోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా నున్న శ్రీ కొమర్రాజు రాజయ్యపంతులుగారు రిటైరగు అయినందున వారి బాపట్లబోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు వీరి గౌరవార్థము వీడ్కోలుసభ నొకదానిని ఏర్పాటుచేసి ఈ సభకు శ్రీ యస్. ఎ. పద్మాపకేశయ్యగారు అధ్యక్షతవహించిరి.

శ్రీ పి. సుబ్బారావు పంతులుగారు శ్రీ రాజయ్యపంతులుగారి చిత్రపటమును బహూకరించిరి. (స్వ. వి.)

నవాబుపేట

నందిగాము, జూలై 29:—

నందిగాము తాలూకా, నవాబుపేట గ్రామములో డి. మహాంతి మహాశయులు (కృష్ణా జిల్లాకలెక్టరు) గారిచే నిన్న సాయంకాలము లేపల్లె డిస్ట్రిక్టు బోర్డు మెంబరు శ్రీ టి. కాశీ. ఎం. పద్మశాలియయ్యగారి అధ్యక్షతన జరుపబడిన పాఠశాలా ప్రధానోపాధ్యాయులు శ్రీ చెన్నుభొట్లబ్బాయి పాత్రికంతులుగారు పాఠశాలా నివేదిక చదివిరి. (జ. వి.)

తెనాలి

జూలై 27:-తెనాలి స్త్రీల క్లబ్బు వార్షికోత్సవము గ్రామ్తత్తనీరూపాలలోగల తెనాలిశారదా స్త్రీమతి కాచనపల్లి కనకమ్మగారి అధ్యక్షతన జరిగినది. శ్రీమతి, కొల్లాశివకపల్లి తాయారమ్మగారు స్త్రీల కర్తవ్యమునుగురించి, అధ్యక్షురాలు గృహిణిధర్మములనుగురించి ఉపన్యసించిరి. హిందీవిద్యార్థులచే పాటలు, అనుపాటకమును శ్రద్ధానంద హరిజనపాఠశాల విద్యార్థులచే తెలుగు నాటకము ప్రదర్శింపబడె! కార్యదర్శి నిమిత్త జనవిపిదపు శ్రీమతి డా॥ పద్మనాభం వెంకటనర్సమ్మగారి వందనములు లభించిరి. (స్వ. వి.)

బాపట్ల

జూలై 28-బాపట్లబోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా నున్న శ్రీ కొమర్రాజు రాజయ్యపంతులుగారు రిటైరగు అయినందున వారి బాపట్లబోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు వీరి గౌరవార్థము వీడ్కోలుసభ నొకదానిని ఏర్పాటుచేసి ఈ సభకు శ్రీ యస్. ఎ. పద్మాపకేశయ్యగారు అధ్యక్షతవహించిరి.

శ్రీ పి. సుబ్బారావు పంతులుగారు శ్రీ రాజయ్యపంతులుగారి చిత్రపటమును బహూకరించిరి. (స్వ. వి.)

తెలుగు దేశంలో విద్యావ్యాప్తికి నిరోధాలు

గుంటూరుజిల్లా గ్రంథాలయ సభలో అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారి ప్రసంగం

గ్రంథాలయాభివృద్ధికి ప్రభుత్వం లక్షరూప్యముల గ్రాంటు ఇవ్వవలెనను కోరిక

బాపట్లె, జూలై 28:—

గుంటూరుజిల్లా గ్రంథాలయ మహాసభ 14 వ సమావేశం ఈ నెల 26 వ తేదీ బాపట్లెయందు పట్టణమున సారస్వతనికేతన ఆవరణయందు మంత్రి శ్రీ తెప్పల గోపాలరెడ్డిగారి అధ్యక్షతను జయప్రదముగా జరుపబడినది.

స్వాగతోపన్యాసం

ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ ఉటుకూరు జయరాముదాసుగారు తమ స్వాగతమందు 1916 వ సంవత్సరమున జరుపబడిన మొదటి జిల్లాగ్రంథాలయసభనుండి నేటివరకు ఈ మండలమున జరిగిన గ్రంథాలయోద్యమాభివృద్ధిని ఎఱింగించి, ప్రభుత్వముచే రద్దుగావింపబడిన గుంటూరుజిల్లాబోర్డు యిదివరలో గ్రంథాలయోద్యమాభివృద్ధి కొనర్చిన సేవను గుర్తించి ప్రశంసించిరి.

ప్రారంభోపన్యాసము

సభాప్రారంభకులు డాక్టరు మాచెర్ల రామారావు సభను ప్రారంభించుచూ గ్రంథాలయములు ఉనికి ప్రస్తుతపరిస్థితులు ముఖ్యమునియు, అట్టి గ్రంథాలయములు ప్రజలలో కలిగెడి భేదాభావములు కాదనోటంటను ఫాసిస్టు గుండెగీటు మోసపు ప్రచారమును అగిగట్టుటకు ప్రజల ప్రస్తుతపరిస్థితుల పెడుద్కొనుట, నిజమగు వార్తల ప్రచారమునకు సహకారముగ నుండగలదని చెప్పిరి.

అధ్యక్షుని ప్రసంగము

అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుచు గ్రంథాలయోద్యమము ఇతర జిల్లాలకంటె గుంటూరు జిల్లాయందు అభివృద్ధికరముగా నున్నదని యు, అందు ఆంధ్రదేశమునకు గుంటూరు జిల్లా మాయామణి అగుట హర్షించియు, అంత మాత్రమునే తృప్తిపడక యితర జిల్లాలలో కూడ ఈ ఉద్యమవ్యాప్తికి ప్రయత్నించడం జిల్లాలోని ఉద్యమ నేతకుల ధర్మమనియు నలోచదువుకున్నవారి సంఖ్య తక్కువ తెలుగు దేశంలో అరవమళయాళమున్నడ రాష్ట్రములకంటె చదువుకున్నవారి సంఖ్య తక్కువయు, వార్తాపత్రికల చదువరుల సంఖ్య, పుస్తకముల ప్రచురణ క్రయము ఆ ప్రాంతములకు దుర్హేచ్ఛమన్నదనియు, ఆ ప్రాంతములోని భాషాభివృద్ధికి ప్రజలే కారణమనియు, దీనికి ఏలోని సౌందర్యము కూడ కారణము కావచ్చునని యు చెప్పిరి. తెలుగుదేశంలో విద్యావ్యాప్తి పెనివిధంగాకలగకపోవడానికి కారణము ప్రభుత్వ కేవలనిరుత్సాహపరచడం కుంతశాదనిరి. వక్తలు కఠినమైన శైలిలో రచించుటవలని సామాన్య ప్రజలకు అందుబాటులో లేకపోవుటచేత, అవి గ్రంథాలయములలో దాచి పెట్టుటకు మాత్రమే ఉపయోగపడుచున్నవనియు మహాకవి ప్రాచీన పుస్తకాలు అభివృద్ధి భావాలతో కూడినవి యున్నా భావాలు సామాన్యజనులకు అందుబాటులో వున్నవి విషయం మని వక్తలు గమనించవలసినదిగా కోరిరి. ఈ నాడు ప్రజాభాషలో రాయవలసిన ఆధునిక గ్రంథాలను త్రోక్కాలి. అందుకు అనుగుణంగా పుస్తకాలను వ్రాయాలనిరి.

శ్రీ కనూరి కుటుంబరావుగారు కార్యదర్శి, గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘము వార్షిక రిపోర్టు చదివిరి.

శ్రీ యుతులు కరణం రామస్వామిచౌదరి, కన్నూరి కుటుంబరావు, శ్రీ కాశీనాథం పట్టాభిరాములు గుప్త, కొండిపర్తి రాఘవాచార్యులుగారలు గ్రంథాలయోద్యమమును గురించి ఉపన్యసించిరి.

శ్రీ సుబ్బా పున్నయ్యగారు, కార్యదర్శి వ్యవస్థ సంఘము, అభినందనములతో సభ ముగిసెను.

తీర్మానాలు

ఈ క్రింది తీర్మానములు నామింపబడినవి.

"గుంటూరు తీబోర్డులు, మునిసిపాలిటీలు, నాగరిక పరిషద్దులలోగల గ్రంథాలయములకు నిధులకొరతల నిమిత్తము నిమ్పుటకు సంపూర్ణస్వేచ్ఛకలిగి యున్నవులు ఉత్తరువులు కావింపవలెనని మదరాసు ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు."

"పలు గ్రామములకు ఒక గ్రంథాలయము అవసరమై యుండుటచే, అట్టి గ్రంథాలయములు స్థాపించి ప్రోత్సహించుటకై ఆవశ్యకములు, రెజిస్ట్రేషన్ రుసుము రు 50 లను తొలగించి నామమాత్రపు రుసుము మాత్రము ఉంచవలయునని ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

గ్రంథాలయములకు రు 35000 లను గ్రాంటు నిచ్చిన ప్రభుత్వ చర్యను సంతసించుచు, వచ్చే సంవత్సరములో లక్ష రూపాయలకు తగ్గకుండా విరాళమునిచ్చి గ్రంథాలయమును ప్రోత్సహించ ఈసభవారు కోరుచున్నారు.

"ప్రజాహితమగు కార్యముల నెక్కడగ ప్రోత్సహించి తోడ్పడుచుండిన గుంటూరుజిల్లా బోర్డును, అధ్యక్షులను ఆపదగ్భములు వగు కారణములతో, రద్దుపరచిన మదరాసు ప్రభుత్వమువారి చర్యను ఈ సభవారు గర్హించుచున్నారు.

చౌకధాన్యం డిపోలు

దగ్గుపాడు గ్రామ రైతుసంఘం ఆదర్శం

నిడుబ్రోలు, జూలై 29:—

గుంటూరు జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి బాచిన సుబ్బారావుగారిటు వ్రాయుచున్నారు:—

యుద్ధమూలకంగా ధరల పెరుగుదల సాగుగానున్న గ్రామాలలోని చిల్లర దుకాణదారులు మార్కెట్టు ధరలకు రెట్టింపువగకూడా పెంచి అధికలాభాలు సంపాదిస్తున్నందులకు ఇబ్బందికలుగజేయుచున్నారు. అవసరమైన ప్రాంతాలలో చౌకడిపోలు పెట్టి అసలు ధరలకు అన్నివస్తువులను అమ్మించవలసినదిగా రైతుసంఘాలు ఎంతో ఆందోళన చేసినా, ప్రభుత్వోద్యోగులు మాటలతోనే కాలము గడపుచుండిరి.

బాపట్లతాలూకా దగ్గుపాడులో గ్రామ రైతుసంఘం చౌకడిపో స్థాపించి సభ్యులకే అమ్ముచున్నారు. ధరలను దొరతనపోట్లనుండి దగ్గుపాడు వలయుబట్లు రైతులు పుచ్చికింగా యిస్తున్నారు. తత్ఫలితంగా రూపాయకు 2½ మానికబియ్యం కొంటున్న వీదలకు 3 మానికలకుపైగా లభించుచున్నవి.

దగ్గుపాడు గ్రామ రైతుసంఘం ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వము, రైతుసంఘము అరసరమను ప్రతిసెంటరులను చౌకడిపోలు పెట్టి అధికలాభాల దోపిడికి గురి అవుచున్న బీద రైతు కూలీప్రజల రక్షణకు తోడ్పడాలని ప్రార్థన.

ఉరవకొండలో ధాన్యం డిపో స్థాపన

ఉరవకొండ, జూలై 28:—

ప్రస్తుతము దేశమునందు ధాన్యపు ధరలు అరికితముగా పెరిగినందున, కూలి జీతములు దీన ప్రజలు కొనుటకు కష్టము కలిగినందున ఉరవకొండ గ్రామములోని పెద్దమనుష్యులు సంఘముగా చేరి షుమారు 2000/- వరాహాలు ప్రోగు చేసి, ఒక జాతరు ధరకు ఒక బస్తాకు రు 1/- ఒక్క రూపాయి నష్టముతో, గడచిన రెండువారములనుండి, సుమారు 200 బస్తాలు ధాన్యము దీనులకు మాత్రము అమ్మకము చేసినారు. ఇదే విధమున 8 నెలలవరకు విక్రయించినట్లు తెలియుచున్నది.

నందిగామలో మహాంతి రిక్రియేషన్ గ్రౌండ్సు ప్రారంభోత్సవము

నందిగామ, జూలై 26:—

నందిగాము సోషల్ క్లబ్బువారు ఆటలకై ప్రత్యేకపరిచి సంపాదించిన తాలూకాలో గల పట్టణమునగల జమీందారులు ముప్పాళ్ల బాబు మొదలగు రైతులు ముఖ్యులు విద్యార్థులను దగ్గరకు రావలసి రూపాయల విరాళముల పొందిరి. సర్కారు నుండి యేబి. శెట్టి స్థలము సంపాదించి బట్టలగోడలను మధ్య నొక చిన్న డాబాను కట్టించి ప్రక్కన టెన్నిసు కోర్టు మేర్పరచి మహాంతి రిక్రియేషన్ గ్రౌండ్సు అని పేరు పెట్టినారు. యీరోజు సాయంకాలం కృష్ణాజిల్లా కలెక్టరు డి. మహాంతి ఐ. సి. యస్. గారిచే గ్రౌండ్సు ప్రారంభము. శ్రీ కాశీశ్వరరావు పంతులుగారు మువగాల ముత్తాయి కుమారజమీందారుగారు ముప్పాళ్ల బాబుగారును కలెక్టరు పతీ మహాశయులు స్త్రీలు కలెక్టరుగారితో దాగ్లు మంది ప్రభుత్వోద్యోగులును పురప్రముఖులు చాలమంది హాజరైరి. (స్వ. వి.)

గుంటూరు మునిసిపలుసంఘం

గుంటూరు, ఆగస్టు 2:—

గుంటూరు పురపాలకసంఘపు శాశ్వత సర్వసమావేశము నిన్నసాయంకాలము జరుపబడెను.

కమిషనరు శ్రీయుత కె. రామకృష్ణయ్య చౌదరిగారి బదలీ ఉత్తరువు రద్దుచేయవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానింపబడెను.

ఈ ఉత్తరువును రద్దుచేయించుటకై శ్రీయుతులు రావు బహదూర్ జాలయ్య, పొత్తూరు వెంకటప్పయ్య, పి. సుబ్బయ్య, మహమ్మద్ ఇస్మాయిల్ గార్లును, ప్రభుత్వపు ఉద్యోగుల దగ్గఱకు వెళ్లి, తగినచర్య తీసుకొనుటకు అధికారమివ్వబడెను. (స్వ. వి.)

చిత్తూరుజిల్లాబోర్డు

విద్యవన్ను హెచ్చు చేయుటకు బోర్డు అనుమతి

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, జూలై 31:—

29-7-42 తేదిన చిత్తూరుజిల్లా బోర్డు సాధారణసభ అధ్యక్షులు శ్రీ. టి. ఎన్. కృష్ణారెడ్డిగారి యాజమాన్యముక్రింద ప్రత్యేకముగా సమావేశమైనది.

విద్యవన్ను

ప్రకృతము జిల్లాబోర్డు పరిధిలో ఉన్నవారి దుంటిలో ప్రాథమిక విద్య పన్ను తొమ్మిదిన ఒడిసు చేయవలెనని ప్రభుత్వము వారు పంపిన ఉత్తరువును గూర్చి సభ్యులు చివరకు చర్చించి యిట్టి క్షామకాలములో రైతులను అధికపన్నులతో వత్తిడి చుట యనునది తమ్రత్రము న్యాయము కాదని భావించి ప్రాథమిక విద్యకు ప్రవృత్తి మందు ఆదాయము చాలనియెడల వానిని గౌర్మెంటు వారే భరించవలెనుగాని ప్రజలపై మోపుట సరికాదని తీర్మానించిరి. యిట్టి బోర్డువారి అభిప్రాయమును గౌర్మెంటువారు రంగీకరింపనియెడల సభ్యులెల్లరు రాజీనామా నిచ్చుటయు యుక్తమను నీకాభిప్రాయము తీర్మానంలో తెలుపబడెను.

కడప జిల్లాబోర్డు

కడప, ఆగస్టు 1:—

ఈమధ్యన కడపజిల్లా కోడూరు గ్రామములో శ్రీమతి కే. రామసుబ్బమ్మగారి అధ్యక్షతక్రింద జరిగిన జిల్లాబోర్డు పనివేళములో బడ్జెట్, పిల్లవసతి, పులివెందుల పంచాయతీబోర్డులను రద్దు చేయుట దరియు; సుండుపలె, బ్రాహ్మణపల్లె గ్రామములను నుండు రూల్ ఔషధశాలను ఆయుర్వేద ఔషధశాలలుగా మార్చుటకు ప్రభుత్వమువారు అనుమతి యివ్వవలెనా యు, విద్యాశాఖకై పన్ను ఎక్కువచేయుటకే ప్రాథమికోపాధ్యాయుల జీతముల అలవెన్సు ఇవ్వవలకు సమ్మతించుచున్నామనియు మొదలగు ముఖ్య తీర్మానములు బోర్డువారు అంగీకరించిరి. (స్వ. వి.)

రాజమండ్రివర్తకునకు శిక్ష

రాజమహేంద్రవరము, జూలై 31:—

జిల్లామేజస్ట్రేటుగారి ఉత్తరువులకు వ్యతిరేకముగా గోదుమలను అక్రమ వర్తకులకు అమ్మినందులకు రాజమహేంద్రవరము వర్తకులను శ్రీ జేతాశ్ నీగ్రాజు రికి నిన్న రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారగు శ్రీ జె. యల్ వుడ్డుగారు 15 నెలలకాలము కఠిన శిక్షను ఇండియా సిట్టరు రూల్సుప్రకారము విధించిరి. (స్వ. వి.)

స్త్రీపతి మానభంగ మొనర్చుట

నేరం రుజువుకాలేదని ముద్దాయిని విడుదలచేయుట

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, జులయి 30:—

కంభంతాలూకా తుమ్మచెర్ల గ్రామమునకు చెందిన పెద్ద పుల్లారెడ్డి (30 సం) అనునతడు తేదీ 7 వ తేదీనాడు దరు గ్రామమునకు చెందిన కొండమ్మ అను 26 సంవత్సరముల వెల్లి అనున స్త్రీని మానభంగ చేసినాడని ఐ. పి. సి 376 మరియు 323 సెక్షన్ల క్రింద ధార్జి చేయబడిన కేసులో జిల్లా అసిస్టెంటు సెషన్సు జడ్జియగు శ్రీ వి. నాగేశ్వరఆయ్యరుగారు గురువారం తీర్పు చెప్పిరి.

ప్రాసిక్యూషను కథ

ప్రాసిక్యూషనువారు తెలిపిన ప్రకారము ముద్దాయి నేరము జరిగినరోజున కొండమ్మ గడ్డిలో కూచుండగా ఆమెను బలాత్కారముగా పట్టుకొని క్రిందపడజేసి, చెంపలకొరికి మానభంగము చేసినాడని తెలుపబడెను.

ముద్దాయి తాను నిర్దోషియని తెలుపుచు తనకు గ్రామ మీనాక్షిలుకు పరిచయమనుచు తనపై యీకేసు కావలె నని మోపబడిన దని తెలుపుకొనెను.

తీర్పు

అసిస్టెంటు జడ్జిగారు తీర్పుచెప్పుచు మానభంగము చేసినది నిజమైనచో ముద్దాయి ఆమె రవికనుంచి నోటిలో త్రుక్కి మానభంగము చేసినపుడు మంచి శరీరపుష్టిగల 26 సంవత్సరముల యువతి అతనిపై యేలాంటి గాయములు గావింపకుండనియు, సమర్థముగాని సాక్ష్యములతోను, ముద్దాయి చెప్పిన అసంబద్ధపు వాజ్మూలములతో మానభంగ నేరమునకు ముద్దాయిని నిందారహితుగా చేయుట శ్రేయస్కరము కాదని భావించి ముద్దాయిని వదలిపెట్టిరి.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కటలాగు ఉచితము.

మీనవి
సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయము
శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసీ,
హెడ్ ఆఫీసు, భీమవరం పి॥ఓ॥ (జిల్లా పశ్చిమ) కాటలాగు ఉచితము.

ఆయుర్వేదౌషధములకు నిలయం
ఆయుర్వేదౌషధములకు నిలయం
చ్యవనప్రాసలేహ్యం
శ్వాసదుర్బలత్వము, దగ్గు, క్షయ మొదలైనవి బండించి రక్తవృద్ధినిచ్చును తూ॥ 20 పౌ॥ రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శి. ఏ. అంగడి లో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా

"నీకు ఉపయోగమునకు కావలసిన సబ్బులన్నీ"



బంగారంవంటి 501 బట్టలసబ్బుగూడా ఉపయోగించేందులకేనని నీకు తెలియును. ఏవిధంగాను ఇప్పటిలో తక్కువకలదని ప్రతివారు తెలిసికొనవలసిన విషయం. మార్కెట్టులో జాస్తిగా వున్నది. కూడబెట్టుకోవడం ఎవ్వరికి సహాయ్యం చెయ్యదు. కూడబెట్టుకొన్నవారికి ఏమీలాభం లేదుగూడాను.

వర్తకులు, ఉపయోగించువారు ఈప్రియమైన సబ్బుదొరకక పోయినట్లయితే చాలా చిక్కులలో పడవలయుననే భయంతో కావలసినదానికంటె ఎక్కువగొని దాచుకొన్నారు. అందువల్లనే ఈ ఎక్కడలేని డిమాండు వస్తూవున్నది. ఈవిధంగా వచ్చే డిమాండును ఎదుర్కొనడం కష్టమైనపని.

ప్రతివారు వారికి కావలసిన 501 సబ్బుమాత్రమే ఎక్కువ తక్కువలు లేకుండా కొనుగోలుచేస్తే సరసమైన ధరలకు గిట్టుటమే గాకుండా అందరికి ఎల్లప్పుడు అందుబాటులోగూడా వుంటుంది. మేముగూడా, అందరి అందుబాటులో ఉంచగలందులకు ప్రయత్నాలు చేస్తాం. మా సేల్సుమన్ దేశమంతటా పూర్తిగా తిరిగి పెద్ద చిన్న అనే భేదం లేకుండా ప్రతివర్తకునివద్ద అమ్మకానికి స్టాకు ఉండేటట్లు చూస్తాయి.

తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, తాతాపురం, బొంబాయి.

"REMEMBER" Closing Date 7-8-42 (3 p. m.)

WIN First Prize Rs. 10,000 AND HELP Sisters & Brothers in Distress



This is a facsimile of the official receipt. General conditions are stated at its back.

Also

Rs. 10,000.—CONSOLATION PRIZES

For ONE, TWO, THREE & FOUR ERROR ENTRIES

The Committee, as a Representative Body of the Government, Red Cross Society, Congress, Hindu Mahasabha & Muslim League nominees on special invitation shall Administer Relief Fund.

All correct solution will be declared on 10th August 1942 and all English Dailies requested to publish same.

The chain of prize competition may be continued till such time help is needed by refugees, evacuees, but persons, not wishing to enter competition, are respectfully requested to send Gift and Donations to —

The National Committee for Protection of Refugees, Evacuees,
NEW DELHI.

HELP THE NOBLE CAUSE AND WIN HANDSOME PRIZES.
A RARE COMPETITION.

Pre-selected words are given. The word which is the best apt answer to the all correct solution should be written in the space provided in the entry form.

Cut and Post this or use Blank Paper

Competition No. 101 A Closing Date 7-8-1942

ENTRY FORM

Clues	*Selected Wosds*	*Solution*
1. Worldly men often do conceal fear with this	Grip Grit	1
2. Greediness results often in	Loss Mess	2
3. Persons who care more for their this are uncomfortting companions	Face Fare Fate	3
4. People often appear ridiculous when they this a lot ...	Fate Hate Rate	4
5. Mothers need no warning when a cross child needs it ...	Lap Nap	5
6. Parents never this more than necessary their children ...	Hamper Pamper	6
7. Angry Woman's criticism seldom this a bold man	Disturb Perturb	7
8. Few are able to hold their temper, face to face with ...	Dude Rude	8
9. Such woman's behaviour is embarrasing	Bad Mad	9

Fenci or incomplete entries are disqualified. The committee is not liable for lost, mislaid or delayed entries. A winning competitor can receive only one prize. Prize amount is liable to be more or less depending upon actual collection General conditions published and all those which be enforced by the committee in this regard are binding on the competitor

To

THE NATIONAL COMMITTEE FOR PROTECTION OF REFUGEES EVACUEES, NEW DELHI.

In entering this competition I agree to abide by the competition rules and all conditions in this regard and to accept committee's decision as final and legally binding.

Signature _____

& Address in full _____

ENTRY FEE Re. ONE Per Entry.

Remitted by M. O or Postal order or as per official receipt No. _____



నా॥ వర్ ఎ. రామస్వామి మొదలియారుగారు 10-7-42 కాయంబర్యారు పి. యస్. జి. బారిటి ఇండస్ట్రియల్ ఇన్వెస్టిగేటరు నియమించిన సందర్భమున వారికి పదవి సంస్థ మాసేటింగ్ ట్రస్టీ దివాన్‌బహదూర్ సి. యస్. జి. రంగ నాథ మొదలియారుగారు స్వాగత మొసగిరి.



బాధకరమైన మూలవ్యాధి నేల కదుర్చుకొన రాదు!

జాంబక్ అద్భుతముగా పనిచేయును.

భయంకరమైన మూలవ్యాధి నుండి విముక్తినొందుడు. పటగా నుండిన, రక్తము కారుచున్న అశ్రద్ధ చేయకుడు జాంబక్ వాడుడు. మూలిలతో తయారు చేయబడిన అద్భుతమైన అంజనము దుర్బలమైన రక్తనాళములకు బలమును చేకూర్చి కీటకాల బాధను పోగొట్టును రక్త కారుట ఆపివేయును.

నేడే జాంబక్ డబ్బా ఒకటి కొనండి. వెల రు 1/- లేక రూ 2/4/- పబ్బు రు 1/- పౌడరు రు 1/- ఏజంట్లు:—దాదా అండ్ కో., పార్కుటౌన్. మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్ వాడుడు.

ZAM-BUK

ఇందు జంతువుల క్రొవ్వు లేదు.

LACTOPEPTINE

లాక్టోపెప్టిన్ అజీర్ణమును అంతమొందించును

ప్రజలు ఆనందించు బాధలకు పదిలో తొమ్మిదవంతు అజీర్ణమే కారణము. మీరు సాధారణముగా భుజించు ఆహారములో మీకు ఆరోగ్యమును, సత్తువనుయిచ్చు పదార్థము యుండవలెను. ఆ యాహారము మీకు కడుపులో మంట గలుగజేసి, వాయువుచేరి కడుపు ఉబ్బిన మీ రెట్లు ఆరోగ్యవంతులుగా నుందురు? లాక్టోపెప్టిన్ సేవించిన ఈబాధలనుండి అతిత్వరలో విముక్తులగుదురు లాక్టోపెప్టిన్ ఆహారము సహజరీతిగా జీర్ణమగునట్లు చేయును. లాక్టోపెప్టిన్‌లోని సహజగుణ మిదియే. సహజరీతిగా ఆహారము జీర్ణమగును. సహజముగా జీర్ణమగుటకు పదార్థములు అవసరమో, ఆపదార్థములు దీనిలో నున్నవి. మీ భోజనానంతరము దీనిని సేవించి పరీక్షించి చూడుడు. ఎట్టిబాధగాని, కష్టముగాని లేకుండ ఉల్లాసముతో నుందురు. మీకు దూపినగుణమునకు మీరే ఆశ్చర్యపడుదురు. లాక్టోపెప్టిన్ మూసుపిరములుగా లభించును. చిళ్లలు, పొడి, ద్రవము. అందరు కెమిస్టులవద్ద, అన్నిస్టోర్లలో అమ్మబడును.

న్యాయస్థానవార్తలు :

మద్రాసు హైకోర్టు

బుణనివారణ సహాయ చట్టం కేసు

న్యాయమూర్తుల భిన్నాభిప్రాయాలు

(న్యా॥ వాడ్సువర్తు,)
(న్యా॥ పతంజలిశాస్త్రి,)

చెన్నపురి, ఆగస్టు 3:—

మద్రాసు బుణనివారణ సహాయచట్టం 8 వ సెక్షనుక్రింద వసూళ్ళసందర్భమున వచ్చిన బహు సేకండు అప్పీలులో న్యాయమూర్తుల భిన్నాభిప్రాయముల వెలిబుచ్చిరి.

కేసు వివరాలు

కేసు వివరము లివి:—1931 లో 1400/- రూపాయ కు వ్రాయబడిన ప్రామిసరీనోటు 1800/- రూపాయలకు తిరుగ వ్రాయబడగ, ఋణదాత హైకోర్టులో రెస్పాండెంటు పదరు సొమ్ము రాబట్టునిమిత్తం దావా గాఖలు చేసెను. దాని పరిష్కార మిత్తం బాకీదారులు ఒకదఫా రూ 100/- ఇంకొకదఫా రూ 910/- నోటుపై వసూళ్లు జెట్టెను. క్రింది రెండుకోరులవారునూ సదరు వసూళ్లు అస్వస్థమున్న వడ్డీ చెల్లు నిమిత్తం చెల్లింపబడెనని ఎంచవలెననియు, మిగిలినది బాకీ పరిష్కార నిమిత్తముగ ఎంచవలెననుచూ దావాను బుణనాతపరంగా డిక్రీ నిచ్చియుండిరి, దానిపై బాకీదారుడు హైకోర్టుకు రెండవ అప్పీలు దాఖలుచేసెను. ఫలాన నిమిత్తం అని నోటు మీద స్పష్టంగా వ్రాయబడకపోయినను, రెండవ చెల్లులో అప్పటి వడ్డీ పోను రూ 218/- బాకీ చెల్లు నిమిత్తమై యున్నదనియు అది తిరుగవ్రాసిన నోటులో వసూళ్లుగ ఎంచుకొనవలెననియు, ఆ వసూళ్లు, 218/- మినహా రూ 1400/- అసలులోనికి తగ్గించుకొనవలెననియు రెస్పాండెంటుతరపు వాదించబడెను.

న్యాయమూర్తుల భిన్నాభిప్రాయాలు

1940, 2 ఎం. ఎల్ జె. లోని పూర్వపు తీర్పులను బట్టియు, 1940, 1 ఎం. ఎల్ జె ప్రీవీ కౌన్సిలు తీర్పులను బట్టియు వడ్డీనియమించి కట్టవలసిన మొత్తం అసలు బాకీ పరిష్కారనిమిత్తముగ ఎంచవలెనని తెలుపుటలేదని న్యా॥ వాడ్సువర్తుగారనిరి.

న్యా॥ పతంజలిశాస్త్రిగారు భిన్నాభిప్రాయమును వెలుపుచూ, ప్రీవికౌన్సిలు నిర్ణయంప్రకారం సదరు రూ 218/-లు తిరువ్రాసిననోటు తాలూకు అసలుక్రింద చెల్లులో చేరుననియు, ఇందుకు 1941 ఎం. ఎల్ జె. ఆధారమనియూ దెలిపిరి

న్యాయమూర్తు లిర్వురూ సదరు విషయమున భిన్నాభిప్రాయము వెలుపుటచే సదరు అప్పీలులో వేరొక న్యాయమూర్తి నిర్ణయము నిచ్చుటకుగాను ప్రధానన్యాయమూర్తి కోరబడెను.

శ్రీ ఆర్. విశ్వనాథఅయ్యర్, శ్రీ టి ఆర్. శ్రీనివాసన్ అప్పెలెంటుతరపునను, ఎస్. పంచాపకేశశాస్త్రి శ్రీ టి. కె. సుందర రామన్, రెస్పాండెంటుతరపునను వాదించిరి.

ద్వీపాంతరం రద్దుచేశారు

హత్యానేరం

(న్యా॥ మాకెట్, న్యా॥ హోవెల్)

తిన్నెవెల్లి సెషన్సుజడ్జిచే హత్యానేరమునకు ద్వీపాంతరవాసశిక్ష విధించబడిన రత్నసామితేలయవర్ అప్పీలులో న్యాయమూర్తులు తీర్పునిచ్చిరి.

తిన్నెవెల్లిజిల్లా కోయిల్‌పట్టితాలూకా మణియాచి గ్రామవాసుడైన రత్నసామి తేలయవర్ అనునతడు 29-5-1941 తేదీన అక్కడి నాయకంపేటలో విరకునాయకంపిళ్ల అనునతనిని పొడిచిచంపెనని ప్రాసిక్యూషనువారి కథనము.

ముద్దాయి నేరముచేసెననుటకు ప్రాసిక్యూషనుసాక్ష్యము నమ్మదగినదిగ లేదనుచూ ముద్దాయి నిర్దోషిఅనుచు న్యాయమూర్తి అతని ద్వీపాంతరమును రద్దుచేసిరి.

* * *

హైకోర్టు సెషన్సు:

దొంగనోట్ల నేరం

ముద్దాయికి నాలుగేండ్లు కఠినశిక్ష

(న్యా॥ కుప్పస్వామయ్యర్)

ఆలీసాకీ రఫాయి అనే సయ్యద్ మహమ్మద్ రఫాయి 7-3-1942 తేదీ ప్రాంతముల ఒకరూపాయి-నోట్లు దొంగతనముగ ముద్రించు పరికరములు కలిగియుండెనను అభియోగము తేబడి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుచే సెషన్సుకు పంపబడెను.

ముద్దాయి నిర్దోషియని వాదించెను. మొదట నిరుద్యోగబాధచే అట్టి సంకల్పము గల్గియుండినను తరువాత తా నాసంకల్పమునుండి విరమించితినని అతడు విన్నవించెను జ్యూరీ వారు ముద్దాయి నేరస్థుడని ఏకగ్రీవముగ అభిప్రాయపడిరి. న్యాయమూర్తి జ్యూరీవారితో ఏకీభవించుచు ముద్దాయికి నాలుగేండ్లు కఠినశిక్షను విధించిరి.

సింగపూర్ అడ్వొకేటు

ప్రధానన్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు గారల యెదుట సింగపూరు అడ్వొకేటు రోలెండ్ సెయింట్‌జాన్ బ్రాడ్‌లే మద్రాసు హైకోర్టు అడ్వొకేటుగ చేర్చుకొనబడిరి.

అడ్వొకేట్ జనరల్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు రోలెండుగారిని చేర్చుకోవలసిందిగ ప్రతిపాదించుచు, ఇంగ్లండులోని న్యాయస్థానము కన్న ఇచ్చటి న్యాయస్థానములు ఉదారాశయముల వెల్లడిచేయుచున్నవనియు బెంజమిన్ అనుఅమెరికావాసుని ఇంగ్లండులో ప్రాక్టీసు చేయ య్యకోవుట తెలిసిన విషయమే ననిరి. మద్రాసు బార్ కౌన్సిల్ తూర్పు 12-వ సెక్షనును తగ్గించుటకు న్యాయమూర్తుల అనుమతిని కైకొనుచూ రోలెండుగారు ఫెడరేటెడ్ మలేయ్ స్టేట్సు చీఫ్ జుడిషియల్ కమిషనరు (ప్రధానన్యాయమూర్తి) కుమారుడనియు, సింగపూరులోని న్యాయవాదులలో పురోగాములలో నొకరనిరి.

క్రొత్త అడ్వొకేట్లు

పైదెంచినవారి యెదుట శ్రీ అల్లాడి కుప్పస్వామి (అల్లాడి కృష్ణస్వామయ్యగారి కుమారుడు), కె. వి సుబ్రహ్మణ్యం, శ్రీ వి. సటగోపాచార్, కె. జి. ఇట్టిన్ విలాస్, మహమ్మద్ మసూరీ, కె. నందకేశరన్, టి. డి. కృష్ణమూర్తి వారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్చుకొనబడిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 4:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం 53-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం 99-0-0
ఎక్సెల్లర్ 102-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి 12-12-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 129-0-0 130-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.
సెల్లికప్పం 32-2-6
"సక్రి" 37-4-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 4:— 12-30 గం.

సవరను 1-కి (టోకుధర) 39-10-0
సవరను 1-కి (చిల్లరధర) 39-12-0
ఫింటుబార్ గోల్డు తులు 1-కి (రెడి) 53-3-0
,, ,, (వాయి) 53-7-0
గోల్డుమూసా తులము 1-కి 52-12-0
సీమవెండి తులము 100-కి (రెడి) 86-0-0
వెండి ,, (వాయి) 84-8-0
వెండి తులం 1-కి 0-14-0

లోహపుమార్కెటు

మదరాసు, ఆగస్టు 4:—

ఇంకుమలాము లేకలు:—డోకి రూ రేకలు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 44-0-0
26 ,, ,, బండిలు 60-0-0

సాదాలేకలు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 48-0-0
,, 26 గేజి రూ 55-0-0

మెటల్ షీట్సుగుండ్రనివి యం. యస్. చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)

పలం. యస్. గుండ్రనివి 3/16 90-0-0
1/4 56-0-0 5/16 50-0-0
3/8 40-0-0 1/2" టు 1" 38-0-0

కడ్డీలు వివిధ సైజులవి హండ్రెడ్వెయిటుకు 35-0-0 రూపాయలనుండి 40-0-0 రూపాయల వరకు.

స్క్వేర్ కడ్డీలు 1/4" టు 1/2" × 1" టు 3" 70-0-0
రౌన్డ్ కడ్డీలు 1 1/2" నుండి 2 40-0-0

(ఉక్కు-రేకులు బారంవెం)

(ధరలు నూటికి ప్రకారం)

4" × 2" × 2 రేకులు బా. 1-కి 50-0-0
యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిట్ 3/16" టు 3/8" 55-0-0
యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2" 55-0-0
,, 1/8" × 1" టు 1 3/4" 45-0-0
ముర్లితీగె 75 పౌనుల చుట్ట 1 కి 42-0-0

బొంబాయి పంటలు

బొంబాయి, ఆగస్టు 3:—

అవిసెగింజలు (సెప్టెం) రూ 8-8-9
వేరుసెనగలు (ఆగస్టు) రూ 62-3-0
(అ. ప్రై.)

ఫ్రాన్సులో జర్మనుసైనిక డివిజనులు

రష్యాకు మార్చబడుట

ఫ్రాన్సుకు వేరేడివిజనులు పంపబడినవి

లండను, ఆగస్టు 3:—

ఫ్రాన్సు యితరపశ్చిమ యూరపు దేశాలనుండి 16 జర్మను డివిజనులు రెండు పాంజరు డివిజనులలో సహా తూర్పు యుద్ధరంగానికి జర్మనులు మార్చారనిన్నీ, అయితే యితర డివిజనులు వాటికి బదులు మళ్లి వుంచారనిన్నీ లండనులో యీవాళ అధికార వర్గాలలో దెలుపబడెను. ఫ్రాన్సులో యిపుడు 9 డివిజనులు మాత్రమే వున్నదనే వార్తగాని, లేక ఫ్రాన్సు బలహీనమైన రక్షణలతో నున్నదను వార్తగాని బాగా తెలిసిన వర్గాలు అంగీకరించుటలేదు. ఫ్రాన్సులోని సైకడివిజనుల మార్పులు సంవత్సరారంభమునుండి జరుగుచునే యున్నవి పశ్చిమమందు జర్మను సైనికబలము బహుశా 25 డివిజనులై యుండును. ఈ విషయములు కూర్చి బ్రిటిషు సోవియటు అధికారు సమాచారములను అపుడపుడు ఒండొరులకు దెలుపుకొనుచున్నారు.

మదరాసు రేడియో

బుధవారం, ఆగస్టు 5

(211; 41.27; 60.98 మీటర్లు)

వార్తలు:—తెలుగులో వార్తలు, ఉద 7-30 గం. మధ్యా. 2-5 గం; సాయం. 6-25 గం. రాత్రి 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు, ఉద 8-0 గం. మధ్యా. 1-30 గం. సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. బదులుదాపి. సాయం 6-10గం. వాణిజ్యవార్తలు, సాయం. 6-15 గం స్థానిక వార్తలు ప్రకటన. రాత్రి 9-15 గం. ఎ. బి. సి. వార్తలు, కార్యక్రమం రాత్రి 9-30 గం. నుండి 10-0 గం.

ప్రసంగాలు:—హైస్కూళ్లకై ప్రసారం. మధ్యా. 2 10 గం స్త్రీలకై ప్రసారం. (ఇంగ్లీషు) సాయం 4-0 గం "ఫ్రాంక్లిక రుగము" శ్రీ వి. ప్రభాకరశాస్త్రి చే తెలుగులో ప్రసంగం. రాత్రి 7-15 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) సాయం 6-35 గం. అమెరికాప్రసారం, రాత్రి 8-3

సంగీతం:—ఎ. యస్. చంద్రశేఖరయ్య (వీణ) ఉద 8-10 గం మధ్యా 1-0 గం. కానకి శ్రీనివాసన్ (గాత్రం) మధ్యా 1-35 గం. సాయం. 6-45 గం బి. కృష్ణస్వామి (నాగస్వరం) సాయం. 5-0 గం. జత్రి మేళనం. రాత్రి 7-30 గం. వి. సి. వైద్యనాథన్ (గాత్రం) రాత్రి 7-45 గం. 9-30, తెలుగు తెలుగు పాటకం. రాత్రి 8-45 గం. టి. కె. బి రాజు(ట్రిపుల్ బా) రాత్రి 9-0 గం.

రికార్డు :—ఉద 7-0 గం; 7-10 గం; 7-40 గం; మధ్యా 2-30 గం. సాయం. 4-30 గం; 5-45 గం; 6-20 గం.

బొంబాయి వస్తుధరలు

బొంబాయి, ఆగస్టు 3:—

బొంబాయి వస్తుమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	197-8-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	198-0-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	191-8-0
కొత్తకంట్రాక్టు	(జనవరి)	314-8-0
,,	(మార్చి)	308-8-0
,, అత్యధికధర	(జనవరి)	315-0-0
,, అత్యల్పధర	(మార్చి)	307-8-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై మందగించెను. తిరిగి వ్యాపారంవల్ల ధర అభివృద్ధిగాంచి లాభనిర్ణయం జరుగుటతో మందగించి ముగింపు వేళకు నిలుకడతో యుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 3:—

	శనివారము క్లోసింగు	సోమవారము క్లోసింగు
అక్టోబరు	18.11/18.13	18.13/18.14
డిసెంబరు	18.28/18.29	18.30/18.31
జనవరి	18.33/18.33	18.34/18 34
మార్చి	18.46/18.46	18.46/18.46
మే	18.54/18.54	18.57/18 57
జూలై	18.60/18.60	18.62/18.62

మధ్యరకము హోజరు 19.48 19.51

October (Highest) 18.15 at 10.00
,, (Lowest) 17.95 at 12 38

న్యూయార్కు మార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 3:—

వెనుకటి ముగింపు నేటి ముగింపు

టి. టి. న్యూయార్కు లండనుమీద 4.03 3/4 4.03 3/4

రత్నపురుషవటి

బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

హోయ్-హోయ్

"సంజీవి మాల్ టెడ్ ఫుడ్"

సంజీవి డిపో
కొత్తపల్లి - (తూ. గో. జిల్లా)

ఒక్కగ్లాసు "సంజీవి మాల్ టెడ్ ఫుడ్"

కరిపినపాలు, సొమ్మసిల్లిన మీ ప్రాణమునకు హాయిని; బలహీనమైన మీ దేహమునకు పుష్టినీ; సమకూర్చును. ఇది జీవనీయ పదార్థముల (విటమిను) మిళితమైన అమూల్య దేశీయ ఆహార పానీయము.

ఆంధ్ర, నైజాం, దత్తమండలాలకు సోల్ ఏజంట్లు:—తటవర్తి నారాయణమూర్తి అండ్ సన్సు, భీమవరం. (ప. గో. జిల్లా.

ఈజిప్టులో నేలమీద పోరాటము లేదు

శత్రు సప్లయి బోట్లపై బ్రిటిషువిమాన సంరంభము

టాంకు నిర్మాణములో అమెరికా చేసిన లోపము

కైరో, ఆగస్టు 3:—

బ్రిటిషుప్రకటనలో ఇట్లున్నది:—"అలామీన్ ప్రాంతములో అన్ని భాగములలోన శనివారం ఆదివారం గస్తీ సైనికదళములు చురుకుగా పనిచేసెను. శేలమీద అంతకన్న ఎక్కువపోరాటము జరుగలేదు."

బ్రిటిష్ విమాన సంరంభము

బ్రిటిషు సైనిక మర్మములను కనిపెట్టు నిమిత్తం బయలుదేరి అలామీన్ ప్రాంతదక్షిణ భాగమునకు కొంచెము దక్షిణమునన్న క్వటారా పల్లపుభూమిదగ్గరకువచ్చిన ఒకజర్మను గస్తీసైనికదళము బ్రిటిషువైమానికులకంటబడి తీవ్రమగు బాంబు ప్రయోగమునకు గురియైనది. సైనికదళములలో కొన్ని సాయుధ మోటారు శకటములుగూడ ఉండె వీటిలో 20 శకటములవి. ఒక పెట్రోలునిలువ మండిపోయెను.

అలామీన్ ప్రాంత మధ్య భాగమున సైనికులను సప్లయిలను కొనిపోవు శత్రుమోటారు శకటములపై బ్రిటిషువైమానికులు వేసిన బాంబులలో కొన్ని సూటిగా తగిలి విశేష నష్టము కలిగించెను. కొన్నిసూటిగా మీదపడక సమీపముగాపడినను నష్టకరముగానే పరిణమించెను.

రేవులకు శత్రునావలకు నష్టము

టోబ్రూక్‌పైన శనివారము బాంబులు పడినప్పుడు పెట్రోలు నిలువలలో భీకరమగు మంటలు బయలుదేరెను. కొన్ని బాంబులు నావలకు చాలా సమీపముగా పడెను.

సోలంలో ఒక శత్రునావమండి బ్రద్దలయ్యెను. బార్డియాగూ రేవుయొక్క మొన ప్రదేశము కొంతవరకు నాశనమైనది. ఒకచిన్న జర్మను మోటారుపోటు ఇచ్చట మునుకపెట్టినది.

సప్లయి బోట్ల విధ్వంసము

ఇటాలియనుల బోట్లపైన దాయములోనుమోటారు బోట్లలోను సప్లయి నింపి జర్మనులు ఈజిప్టుకు పంపుచున్నారు. ఈ బోట్లలో భీరంగు లమర్చబడియున్నవి. కనుక బ్రిటిషువిమానములు వేయు బాంబులకు ఈ భీరంగిగుండ్లు జవాబు చెప్పుచున్నవి. ఈ బోట్లను హతమార్చుట బ్రిటిషువైమానికుల నిత్యకార్యక్రమములో ముఖ్యమైన అంశము ఒక వైమానికుడు రెండు జర్మను బోట్లను అంతమొందించె. ఒక బోటు మునిగినస్థలమందు దాని నిండ ఉన్న పెట్రోలు సముద్రపు నీటిలో తేలి రంగులు రంగులుగా కనుపింపడం చ్చెను మరొకబోటులో బాంబులు చేలుడు కాంతులు కనులు మిరుమిట్లు కొలిపెను.

టాంకు కర్మాగారములపై బాంబులు

మెర్సామట్రూలోని జర్మను టాంకు కర్మాగారముమీద విమానదాడి ఘనమైనదని చెప్పవచ్చును.

బ్రిటిషు నౌకాదళ విమానములు కూడా దాడులలో పాల్గొనుచున్నవి.

ఎల్ దాబాకూడ మరల బ్రిటిషు విమాన దాడులను రుచిచూచినది.

బాలురు ఇంజన్ల హోలిఫాక్సు రకపు బ్రిటిషు బాంబరు విమానములు అమెరికనుల పెద్దబాంబులతో కలసి పనిచేయుచున్నట్లు సమాచారము తెలిసినది.

తెల్లవారి పడకనుండి లేచు విధానము

ఈక్రింది మార్గమును అనుసరించుడు



4 తరువాత బ్రష్‌తోగాని, దువ్వెనతోగాని దువ్వుట. ఈ సువాసనయుతమైన నారికేళకేశతైలము మీకురులకు కొంతకాలము మృదుత్వమును చేకూర్చును.

మీ కేశములు ఆరోగ్యవంతములగుటకు, వనోహరముగా నుండుటకు ఎల్లప్పుడు సువాసనయుతమైన టామ్‌కో నారికేళకేశతైలమును ఉపయోగింపుడు. అన్ని గొప్ప అంగళ్ళలో దొరకును. సువాసనయుతమైన నారికేళకేశతైలము.

టామ్‌కో

కొబ్బెరనూనె షాంపూ

టామ్‌కో సేల్స్ డిపార్టుమెంటు

A TATA PRODUCT

మదరాసు అండు నీళింద్రాబాదు.

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం బొంబాయివారిచే తయారుచేయబడినది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సిండికేటుకు ఎన్నిక

మద్రాసు, ఆగస్టు 2:—

సెనెటునుంచి సిండికేటుకు ఎన్నుకొనబడే దుకు ఈ క్రింది వారి పేర్లు సూచింపబడినవని ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు

శ్రీ రేపాల దశరథరామిరెడ్డి, జేరిరాజు హనుమంతరావు, తెల్లాకుల జాలయ్య, కడప కోటిరెడ్డి, తిరిపెట్టి రామారావు, దినుర్తి రామస్వామి కందాళ సర్వేశ్వరశాస్త్రి గారలు ఓటింగుపేర్లు సెనెటు మెంబర్లకు శనివార 8 వ తేదీ పంపబడును.

బ్రిటిషు తిరోగమనమునకు అమెరికా బాధ్యత

న్యూయార్కు, ఆగస్టు 3:—

"అట్లాంటిక్ మన్‌థలీ" అను ఒక అమెరికనుపత్రిక లిబియాలో బ్రిటిషువారిఅపజయమునకు అమెరికాసంయుక్తరాష్ట్రములుగూడా బాధ్యతవహించవలసియున్నదని వ్రాసెను. 360 డిగ్రీలు అనగా పూర్తిపద్దులములో ఎటుపట్టిన అటుత్రిప్పుటకు వీలైనభీరంగులు గల టాంకులను తయారుచేసి తమకు ఇయ్యవలెననీ అమెరికా సంయుక్తరాష్ట్రములను బ్రిటను కోరివచ్చెను. యుద్ధానుగుణఫలితమైన ఈ అమూల్యమైన సూచనను అమెరికా సంయుక్తరాష్ట్రములు పాటించక సాధారణపుటాంకులను తయారుచేసి బ్రిటనుకు ఇచ్చెను. లిబియాలో బ్రిటిషువారు జయము గాంచకపోవుటకు ఇదియొక కారణమని ఈ పత్రిక అభిప్రాయము.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras